# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

3rd ANNIVERSARY CELEBRATIONS



## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



సంపుటి: 03 | సంచిక : 40 | శనివారం, సెప్టెంబరు 7, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2




## ఉద్యమనేత జిట్టా కన్నుమూత

అనారోగ్యంతో బీఆర్ఎస్ నేత బాలకృష్ణారెడ్డి మృతి

కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స

భువనగిరిలో అంత్యక్రియలు.. జిట్టా మృతికి కేసీఆర్ దిగ్భ్రాంతి



## సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ ఇకలేరు

అనారోగ్యంతో కన్నుమూసిన కవి

సంతాపం తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# టీపీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్ గౌడ్

పార్టీ అగ్రనాయకులు తనపై విశ్వాసం ఉంచారన్న మహేశ్ కుమార్ గౌడ్


రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలకూ కృతజ్ఞతలు తెలిపిన మహేశ్ కుమార్

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్‌ను నియమించిన అధిష్ఠానం

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసింది. ఈ మేరకు ఆయన పేరును ఏఐసీసీ అధికారికంగా వెల్లడించింది. బీసీ వర్గానికి చెందిన నేతకే పీసీసీ పగ్గాలు అప్పగించింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక, ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్సీగా ఉన్నారు. 2023లో పీసీసీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా పని చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'నాపై అత్యంత నమ్మకంతో నాకు కీలకమైన టీపీసీసీ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు. పార్టీ అప్పగించిన ఈ గొప్ప బాధ్యతలను చిత్తశుద్ధితో అంకిత భావంతో పని చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తాను. నిరంతరం కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానంగా పని చేసి రాష్ట్రాభివృద్ధికి, పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తాను. ఇంతకాలం నాకు అన్ని రకాలుగా సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు

(మిగతా 2వ పేజీలో)









## వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ నవగ్రహ యాగం

మర్కుక్: సిద్ధిపే ట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లి గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలో మాజీ సిఎం కెసిఆర్ దంపతులు శుక్రవారం మహా నవగ్రహయాగం నిర్వహించారు. యాగశాలలో వేద పండితు ల మంత్రోచ్చారణల మధ్య నవగ్రహ యాగం ఎదుట జ్యోతి ప్రజ్వలన చేసి యాగం ప్రారంభించారు. యాగం కొనసాగేందుకు వీలుగా ముందుగా మ హాగణపతి పూజ నిర్వహించారు. అనంతరం నవగ్రహ యాగంలో మహా మంగళ హారతి, పుష్పాభిషేకం, అష్టావధాన సేవ తదితర కార్యక్రమాలు వేద పండితులు నిర్వహింపజేశారు. అనంతరం కెసిఆర్ దంపతులు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, మా జీ ఎంఎల్ఎలు, జెడ్‌పిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త విజయవాడను చూపిస్తా

హుద్‌హుద్‌లో విశాఖను తీర్చిదిద్దినట్టే వరద తాకని నగరంగా మారుస్తా



నష్టపోయిన వారిని నిలబెట్టడం పెద్ద సవాల్

కేంద్రం ఉదారంగా ఆదుకుంటుందని ఆశిస్తున్నా

వేగంగా సాయం పంపిణీకి ఏర్పాట్లు

కేంద్ర సాయంపై వస్తున్న వార్తలు వదంతులే

మేం ఇంకా నివేదికే పంపలేదు: చంద్రబాబు

అమరావతి, సెప్టెంబరు 6 : వరద ముంపు ఉండని కొత్త విజయవాడను చూపిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. 'హుద్‌హుద్ తుఫాన్‌లో చిన్నాభిన్నమైన విశాఖను తర్వాత ఒక అందమైన నగరంగా తీర్చిదిద్దాం. అలాగే విజయవాడ రూపురేఖలు మారుస్తాం" అన్నారు. శుక్రవారం ఆయన విజయవాడ కలెక్టరేట్‌లో మాట్లాడారు. "మానవ తప్పిదాలతో విజయవాడ మునిగింది. బుడమేరు ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి, గట్లను గత ప్రభుత్వం పటిష్ఠం చేసి ఉంటే ఇవాళ ఈ వరద ఉండదు. లక్షల మందికి ఇంత శోకం ఉండదు. బుడమేరు గట్టుకు పడిన గండ్లలో ఇంకా ఒకటి పూడ్చాల్సి ఉంది. ఆర్మీ నిపుణులను కూడా తీసుకువచ్చాం. వరద నడుస్తుండగా గండిని పూడ్చడం క్లిష్టంగా ఉందని వాళ్లు కూడా చెబుతున్నారు. అయినా పెద్ద పోరాటం చేస్తున్నాం. రేపటికి గండి పూడ్చే అవకాశం ఉంది. ఈ వాగుకు నిన్న తొమ్మిది వేల క్యూసెక్కుల వరద రావడంతో అందులో కొంత విజయవాడలోకి మళ్లీ ప్రవహించి కొన్నిచోట్ల ముంపు పెరిగింది. ఈ రోజు రాత్రికి వాన పడకపోతే రేపటికి గండి పూడు స్తాం. కాబట్టి ఇబ్బంది ఉండదని అనుకొంటున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

### ఇవ్వగలిగినంత చేయూత అందిస్తా...

వరదల్లో నష్టపోయిన వారిని నిలబెట్టాలన్నది తన తపనని, దానిపైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నానని చంద్రబాబు తెలిపారు. "వ్యాపారాలు చేసుకొనేవారు బాగా దెబ్బతిన్నారు. ఇళ్లలో సామాన్లు నాశనం అయ్యాయి. వాహనాలు దెబ్బతిని నష్టపోయారు. ఇవన్నీ నేను నాకళ్లతో చూశాను. వీరిని ఎలా ఆదుకోవాలన్నది సమస్య. బీమా కంపెనీలు కొర్రీలు వేయకుండా త్వరగా పరిహా రం ఇచ్చేలా చూస్తున్నాం. ప్రభుత్వం నుంచి ఏవైనా సర్టిఫికెట్లు కావాలంటే ఇస్తామని చెప్పాం. వ్యాపారా లు, వాహనాలు, ఇళ్ల రుణాలు రీ షెడ్యూల్ చేసి వారికి కొంత వ్యవధి దొరికేలా చూడాలని అనుకొంటున్నాం. కొత్త రుణాలు ఇప్పించడంపై బ్యాంకులతో మాట్లాడుతున్నాం. మేం సొంతంగా ఇవ్వడానికి రాష్ట్రం ఇప్పటికే బాగా లోటులో ఉంది. ఈ పరిస్థితులన్నీ కేంద్రానికి వివరించాం. వాళ్లు కూడా ఉదారంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం. అవసరం అయితే ఢిల్లీ వెళ్ళే విషయం ఆలోచిస్తానని చెప్పారు. కాగా, వరద ముంపునకు గురై న ప్రాంతాల్లో దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లలో పరికరా లు, సామాన్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నామని వెల్లడించారు. బయటి ప్రాంతాల నుంచి మెకానిక్‌లను తెప్పించి, ప్రభుత్వం నుంచి కొంత ఖర్చుకూడా పెట్టి వాటిని మరమ్మతులు చేయించే ఆలోచన చేస్తున్నామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో బాధితులకు సాయం అందించే పని వేగంగా సాగుతోందని ఆయన చెప్పారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..

### సరుకులతోపాటు యాపిల్స్, నూడుల్స్..

చిన్నాపెద్దా తేడా లేకుండా ముంపు ప్రాంతంలో ఉన్న ప్రతి కుటుంబానికి సరుకులు

(మిగతా 2వ పేజీలో)



# మోదీ, బాబు అండగా ఉంటారు

రైతులు ఎవరూ అధైర్య పడొద్దు

అన్ని విధాలుగా సాయం చేస్తాం

ఎరువులు, విత్తనాలు అందజేస్తాం

వైసీపీ సర్కారు 'ఫసల్ బీమా'కు ప్రీమియం కట్టకపోవడంతో రైతులకు నష్టం: శివరాజ్ సింగ్

తెనాలి/అమరావతి, సెప్టెంబరు 6,గన్నవరం: రైతులు ఎవ రూ అధైర్య పడొద్దని, ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు అండగా ఉంటారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ భరోసా ఇచ్చారు. ఇదే విషయాన్ని తెలియజేయాలని కేంద్రం తనను పంపిందన్నారు. ఏ ఒక్కరూ కన్నీరు కార్చొద్దని, ఆందోళన చెందాల్సిన పనిలేదని, రైతుల జీవితాల్లో మళ్లీ వెలుగులు తెస్తామని చెప్పారు. శుక్రవారం కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో దెబ్బతిన్న పంటలను చౌహాన్ పరిశీలించారు. అనంతరం ఎస్ఎల్‌వీ లైలా గ్రీన్ మెడోస్ దగ్గర రైతులతో మాట్లాడారు. రైతు పలగాని శ్రీనివాసరావు మంత్రి ముందు తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను 30 ఎకరాలు

(మిగతా 2వ పేజీలో)

# ఆదిమూలంపై అత్యాచారం కేసు

బాధిత మహిళ ఫిర్యాదుతో తిరుపతి పోలీసుల కేసు నమోదు

వైద్య పరీక్షలకు బాధితురాలి నిరాకరణ

చెన్నైలోని ఆసుపత్రిలో ఎమ్మెల్యే కోనేటి

విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాలు



తిరుపతి, సెప్టెంబరు 6 : తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పోలీసులు అత్యాచారం కేసు నమోదు చేశారు. ఆదిమూలం తనను బెదిరించి బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డారంటూ తెలుగు మహిళా నాయకురాలు గురువారం రాత్రి తిరుపతి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు క్రైమ్ నంబరు 430/24తో ఐపీసీ 376, 506(భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 64, 351-2) కింద కేసు నమోదు చేశారు. సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలానికి చెందిన బాధితురాలు గురువారం హైదరాబాద్‌లో మీడియా ఎదుట ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే ఆదిమూలాన్ని టీడీపీ నుంచీ సస్పెండ్ చేశారు. ఆ క్రమంలో గురువారం రాత్రి బాధితురాలు తన భర్తతో కలసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూలై 6, 17న తిరుపతిలోని భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు పిలిచి బలవంతంగా తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తరచూ ఎమ్మెల్యే ఫోన్లు చేస్తుండడంతో తన భర్త తనను నిలదీశారని, దీంతో భర్తకు జరిగిన విషయం చెప్పినట్టు తెలిపారు. ఆగస్టు 10వ తేదీన అదే హోటల్‌కు రమ్మని ఎమ్మెల్యే ఫోన్ చేయడంతో.. తన భర్త సూచనల మేరకు పెన్ కెమెరాలో తనను బలాత్కరించడాన్ని వీడియో రికార్డు చేశానని పేర్కొన్నారు. కాగా, బాధితురాలి ఫిర్యాదుతో సీఐ మహేశ్వర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం బాధిత మహిళను వైద్య పరీక్షల నిమిత్తం రుయాస్పత్రికి తరలించారు. అయితే వైద్య పరీక్షలు అవసరం లేదంటూ మొండికేయడంతో పోలీసు అధికారులు, వైద్యులు ఆమె నుంచీ లిఖితపూర్వకంగా రాయించుకుని వెనక్కి పంపేశారు.

### కాల్ డేటా సేకరణ

ఎమ్మెల్యే ఆదిమూలం గుండెపోటుతో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరినట్టు తెలిసింది. తెలుగు మహిళ నాయకురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎమ్మెల్యేపై కేసు నమోదైన నేపథ్యంలో ఆయన ఎక్కడున్నారో తెలుసుకునేందుకు తిరుపతి ఈస్ట్ పోలీసులు ఆరా తీయగా ఈ విషయం తెలిసింది. మరోవైపు.. ఆదిమూలం వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. దీంతో బాధిత మహిళ నుంచి ఫిర్యాదు అందగానే తిరుపతి జిల్లా పోలీసు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఎమ్మెల్యే మొబైల్ నంబరు, బాధిత మహిళకు చెందిన రెండు నంబర్లు, ఆమె భర్త మొబైల్ నంబర్ల కాల్ డేటా సేకరిస్తున్నారు. బాధిత మహిళ హోటల్‌కు వెళ్లిన తేదీలతో పాటు ఆయా తేదీలకు పది రోజులు అటూ ఇటూగా కూడా కాల్ డేటా సేకరిస్తున్నారు. ప్ర?ధానంగా ఫోన్లు ఎవరు ఎవరికి చేశారు? ఎన్ని సార్లు చేశారు? అన్న వివరాలపై దృష్టి సారించారు. ఫిర్యాదులో పేర్కొన్న

(మిగతా 2వ పేజీలో)

# ఉద్యమనేత జిట్టా కన్నుమూత

### అనారోగ్యంతో బీఆర్ఎస్ నేత బాలకృష్ణారెడ్డి మృతి

### కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స

### భువనగిరిలో అంత్యక్రియలు.. జిట్టా మృతికి కేసీఆర్ దిగ్భ్రాంతి

హైదరాబాద్/యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 6 : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. నెలన్నరగా మృత్యువుతో పోరాడి శుక్రవారం ఉదయం 11.47గంటలకు తుదిశ్వాస విడిచారు. బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో గత నెలన్నరగా సికింద్రాబాద్‌లోని యశోదా దవాఖానలో చికిత్స తీసుకుంటున్నారు. జిట్టా మరణవార్తతో భువనగిరి శోకసంద్రంలో మునిగిపోయింది. జిట్టా పార్థివదేహాన్ని భువనగిరిలోని ఆయన ఫామ్‌హౌస్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నేత, జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన పోరాటంలో జిట్టా బాలకృష్ణారెడ్డి క్రియాశీలకంగా పాల్గొన్నారని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. వారి మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**జిట్టా ప్రస్థానం ఇలా..**

జిట్టా 1972 డిసెంబర్ 14న జిట్టా బాల్‌రెడ్డి (రిటైర్డ్ టీచర్), రాధమ్మ దంపతులకు జన్మించారు. సొంతూరు భువనగిరి పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లి. ఆయనకు భార్య సునీత, కుమారుడు వివేకానందరెడ్డి, కూతురు ఝాన్సీ ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో యువజన సంఘాలను ఏకం చేయడంలో జిట్టా కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌తో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు. ఉద్యమంలో మంచి పేరు తెచ్చుకున్న జిట్టాకు రాజకీయంగా కలిసిరాలేదు. భువనగిరి ఎమ్మెల్యేగా పలు దఫాలుగా పోటీ చేసినా అదృష్టం కలిసిరాలేదు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల్లో పని చేశారు. వివిధ పరిణామాల నేపథ్యంలో సొంతంగా యువ తెలంగాణ పార్టీ స్థాపించారు. ఆ తర్వాత పార్టీని



బీజేపీలో విలీనం చేశారు. అటు నుంచి కాంగ్రెస్, తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన తల్లి రాధమ్మ పేరున కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.106 గ్రామాల్లో వాటర్ ఫిల్టరు ఏర్పాటుచేయించారు. తెలంగాణ జాతర, ధూంధాం కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించారు. భువనగిరిలో జూనియర్ కాలేజీ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేశారు.

**అశ్రునయనాల మధ్య కన్నీటి వీడ్కోలు**

ప్రజానేతకు భువనగిరి జనం అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జిట్టా పాడెను మోశారు. జిట్టా బాలకృష్ణారెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు డిమాండ్ చేశారు. పార్థివ దేహాన్ని అంబులెన్స్‌లో తరలిస్తుండగా అడ్డుకుని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డిని అడ్డుకునేందుకు యత్నించారు.

# టీపీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్ గౌడ్




ధన్యవాదాలు. నాకు పదవి రావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు అంటూ కామెంట్స్ చేశారు. కాగా, తెలంగాణకు కొత్త పీసీసీ అధ్యక్షుడిని నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ నెలల సమయం తీసుకుంది. ఆగస్టు 23న పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై సుదీర్ఘంగా చర్చించిన హై కమాండ్ పెద్దలు. విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్. కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాలలో మహేష్ కుమార్ గౌడ్‌కు పట్టుంది. దక్షిణ తెలంగాణ నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండడంతో ప్రాంతీయ సమీకరణాల దృష్ట్యా ఉత్తర తెలంగాణ నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్‌ను హైకమాండ్ ఎంపిక చేసింది. ఓసీ సామాజిక వర్గం నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క, బీసీ సామాజిక వర్గం నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్‌ను ఎంపిక చేశారు. కుల సమీకరణలను దృష్టిలో ఉంచుకొని అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. కాంగ్రెస్ హై కమాండ్ పెద్దలతో మహేష్ కుమార్ గౌడ్ క్రియాశీల సంబంధాలు కలిగి ఉన్నారు. అంతకుముందు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆ పదవి ఖాళీ అయ్యింది. ఆ స్థానంలో మమేష్ కుమార్ గౌడ్‌ను ఎంపిక చేశారు. ఇక, రేవంత్‌కు అత్యంత సన్నిహితుడైన మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ పీఠం వరించడం విశేషం.

**రాజకీయ ప్రస్థానం ఇలా..**

నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలంలోని రహత్ నగర్‌లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మించారు. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు. ఆయన ఆ తరువాత 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్న వయస్సులోనే పోటీ చేసి ఓటమి చెందారు.

- 2013 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పని చేశాడు.
- 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయాడు.
- అనంతరం, పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.
- 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించారు. కానీ, అధిష్ఠానం మైనార్టీలకు కేటాయించడంతో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు.
- మహేష్ కుమార్ 2018 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా నియామకం.
- 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా ఎంపికయ్యారు.
- 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ-పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితుడయ్యాడు.
- 2024 జనవరి 29న తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందారు. రెండు స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఆయన పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది.
- జనవరి 31న తెలంగాణ శాసనమండలి సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు.




# 'ఈ పదేళ్ల పాలన సువర్ణాక్షరాలతో లిఖించాల్సిందే!'

జమ్ము కశ్మీర్ స్వయంప్రతిపత్తి అధికరణ 370.. కనుమరుగైన చరిత్ర అని, అది ఎన్నటికీ మళ్లీ తెర మీదకు రాబోదని బీజేపీ సీనియర్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కుండబద్ధలు కొట్టారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంతో శుక్రవారం బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారాయన. భారత దేశ చరిత్ర.. అందులో జమ్ము కశ్మీర్‌కంటూ కొన్ని పేజీలుంటే 2014-2024 మధ్య పాలనను సువర్ణాక్షరాలతో లిఖించాల్సిందే. కానీ, ఒక్క విషయం స్పష్టం చేయదల్చుకున్న. ఆర్టికల్ 370 ఎన్నటికీ తిరిగి రాదు. అది గతించిన అధ్యాయం అని అన్నారాయన. బీజేపీ పాలనకు ముందు జమ్ము కశ్మీర్ ఎలా ఉండేదో దేశం మొత్తానికి తెలుసు. 2014 దాకా ఉగ్రవాదంతో పాటు వేర్పాటువాదం ఇక్కడ రాజ్యమేలేవి. ఇక్కడి పరిస్థితులను కొందరు అవకాశవాద రాజకీయాల కోసం ఉపయోగించుకున్నారు. కానీ, బీజేపీ పదేళ్ల పాలనలో ఇక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా కట్టడి అయ్యాయి అని పేర్కొన్నారు. 1947 నుంచే జమ్ము కశ్మీర్ మా హృదయాలకు దగ్గరగా ఉండేది. ఇది ముమ్మాటికీ భారత్‌లో అంతర్భాగమే. ఇక్కడ శాంతి స్థాపనే మా ముందున్న లక్ష్యం. వచ్చే ఐదేళ్ల కోసం ప్రభుత్వ ఏర్పాటునకు మాకు ఒక అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో జమ్మును చేరుస్తాం అని అని అమిత్ షా ప్రసంగించారు

**బీజేపీ మేనిఫెస్టోలో ప్రధానాంశాలు..**

జమ్ము కశ్మీర్ రాజౌరిలో టూరిస్ట్ హబ్ ఏర్పాటు. తద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పన. తికా లాల్ తప్లూ విస్తాపిత్ సమాజ్ పురన్వాస్ యోజన (TLTVPY) పేరిట కశ్మీర్ పండిట్లను సురక్షితంగా వెనక్కి రప్పించడం.. వాళ్లకు భద్రత కల్పించడం జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదం సమూల నిర్మూలన.. అందుకు సంబంధించి శ్వేత పత్రం విడుదల

# సుప్రీంకోర్టులో సందీప్ ఘోష్‌కు ఎదురుదెబ్బ.. పిటిషన్ కొట్టివేత



కోల్‌కతా: కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గత నెలలో ఆసుపత్రిలో వైద్యురాలిపై హత్యాచారం జరిగిన సమయంలో.. నిందితుడు సంజయ్ రాయ్‌తోపాటు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్‌గా ఉన్న సందీప్ ఘోష్‌పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అయితే వైద్యురాలి కేసు విచారణను సీబీఐకి బదిలీ చేసిన కోల్‌కత్తా హైకోర్టు.. ఘోష్‌పై అవినీతి ఆరోపణల కేసు దర్యాప్తును సైతం సీబీఐకే అప్పజెప్పింది. ఈ క్రమంలో హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సందీప్ ఘోష్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నేడు(శుక్రవారం) ఆయన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. తన పదవీకాలంలో ఆర్జీకర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌లో భాగస్వామిగా చేర్చుకోవాలన్న సందీప్ ఘోష్ విజ్ఞప్తిని తిరస్కరించింది. 'ఒక కేసులో నిందితుడిగా ఉన్న మీరు.. కలకత్తా హైకోర్టు విచారిస్తున్న పిటిషన్‌లో జోక్యం చేసుకునే హక్కు లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కాగా ఆగస్టు 9న ట్రైనీ డాక్టర్‌పై జరిగిన హత్యాచారంతో.. అవినీతి ఆరోపణలను అనుసంధానిస్తూ హైకోర్టు చేసిన కొన్ని వ్యాఖ్యలను తొలగించేందుకు కూడా అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇదిలా ఉండగా.. 2021 నుంచి సందీప్ ఘోష్ ఆర్‌జీ ఆసుపత్రి ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. ఆయన హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఆర్థిక అవకతవకలపై దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం నుంచి సీబీఐకి బదిలీ చేయాలని కలకత్తా హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.. ఇక వైద్యురాలి కేసులో సందీప్ ఘోష్‌ను రెండు వారాలుగా విచారించిన అనంతరం సోమవారం సీబీఐ అతన్ని అరెస్టు చేసింది. వైద్య కళాశాలలో ఆర్థిక అవకతవకలకు పాల్పడిన కేసులో కోర్టు ఎనిమిది రోజుల కస్టడీకి అప్పగించింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఘోష్ నివాసంపై శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు చేసింది. ఘోష్, అతడి సహచరులకు సంబంధించిన వివిధ ప్రదేశాలలో దర్యాప్తు సంస్థ అధికారులు దాడులు చేశారు. ఆస్పత్రి డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రసూన్ ఛటర్జీ ఇంట్లో కూడా సోదాలు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

## సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ ఇకలేరు

### అనారోగ్యంతో కన్నుమూసిన కవి

### సంతాపం తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 6 : ప్రముఖ కవి, సినీ గేయ రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ(76) హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆటా వేడుకల్లో పాల్గొనేందుకు అమెరికా వెళ్లిన ఆయన, ఆరోగ్యం దెబ్బతినడంతో జూలై 16న హైదరాబాద్ దవాఖానలో చేరారు. వడ్డేపల్లి సిరిసిల్లలో ఓ చేనేత కుటుంబంలో జన్మించగా, హైదరాబాద్‌లోని నాగోల్‌లో స్థిరపడ్డారు. రెండ్రోజుల క్రితమే తెరసం ఆయనకు జీవనసాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసింది.వడ్డేపల్లి కృష్ణ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాహిత్య రంగంలో ఆయన సేవలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణ మృతికి కవులు, కళాకారులు, రచయితలు, సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

# కొత్త విజయవాడను చూపిస్తా

ఇస్తున్నారు. దీనితోపాటు డ్రై ప్యాకేజి కింద ఆరు నూడుల్స్ ప్యాకెట్లు, ఆరు యాపిల్స్, ఆరు లీటర్ల మంచినీళ్లు, రెండు లీటర్ల పాల ప్యాకెట్లు, ఆరు బిస్కట్ ప్యాకెట్లు కూడా ఇస్తున్నారు. శనివారం వరకూ ప్రభుత్వ సిబ్బంది.... సుమా రు నలభై వేల కుటుంబాలకు వీటిని పంపిణీ చేస్తారు. ఆదివారం నుంచి రేషన్ షాపుల్లో పెట్టి అక్కడ నుంచి అందరూ తీసుకువెళ్లే ఏర్పాటు చేస్తున్నారు. ఆధార్ కార్డు చూపించి వీటిని తీసుకోవచ్చు. ఆకు కూరలు రెండు రూపాయలు, కొన్ని రకాల కూరగాయలు కిలో ఐదు, మరి కొన్ని కిలో రూ.10 రేటు పెట్టి ముంపు ప్రాంతాల్లో ప్రభుత్వం తరపున విక్రయిస్తున్నారు. శుక్రవారం నలభై వేల కిలోల కూరగాయలు తెప్పించారు. శనివారం నుంచి ఇంకా ఎక్కువ తెప్పిస్తున్నారు. శుక్రవారం ఒక్క రోజే పదకొండున్నర లక్షల మంచినీళ్ల బాటిళ్లు, నాలుగున్నర లక్షల పాల ప్యాకెట్లు, ఆరు లక్షల బిస్కట్ ప్యాకెట్లు, డెబ్బై ఐదు వేల కొవ్వొత్తులు, ఏభై వేల అగ్గిపెట్టెలు సరఫరా చేశారు. కాగా, ముంపు ప్రాంతాల్లో ఏడువేల మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. ఇప్పటికి 12 వేల టన్నుల చెత్తను తీశా రు. 110 ఫైర్ ఇంజన్లు రోడ్లు, ఇళ్లు, అపార్ట్‌మెంట్లు శుభ్రం చేస్తున్నాయి. నీళ్లు ఉన్న ప్రాంతాల్లోని 23 వేల కనెక్షన్లు మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో కరెంటు సరఫరా పునరుద్ధరించారు. 15 డ్రోన్లు ఆహారం పంపిణీ చేస్తున్నాయి. విజయవాడ ముంపు ప్రాంతంలో ఉచిత బస్సులు పెట్టామని తెలిపారు.

**కేంద్ర సాయంపై వదంతులు..**

రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం రూ. 3300 కోట్లు సాయంగా ప్రకటించిందని వచ్చిన వార్తలు ఒట్టి వదంతేనని చంద్రబాబు స్పష్టం చేశారు. వరద నష్టంపై తాము ఇంకా నివేదిక కూడా పంపకుండానే కేంద్రం ఎలా సాయం ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. నివేదికను శనివారం కేంద్రానికి పంపుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా, బుడమేరు కట్ట తెగిన ప్రాంతంలో హెలికాప్టర్‌లో సీఎం శుక్రవారం ఉదయం ఏరియల్ విజిట్ చేశారు. బుడమేరు ఏపే ప్రాంతాలగుండా ప్రవహించి కొల్లేరు సరస్సులో కలుస్తున్నదీ, అక్కడి గ్రామాల పరిస్థితి ఏమిటనేదీ ఆయన పరిశీలించారు.

**పండగరోజూ కలెక్టరేట్‌లోనే బాబు**

శనివారం వినాయక చవితి పండగ రోజు కూడా విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండిపోవాల ని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. "శనివారం వినాయక చవితిని కలెక్టరేట్‌లోనే చేసుకొంటున్నా ను. ఇంటికి వెళ్లడం లేద"ని తెలిపారు. విజయవాడ నగరం గతంలో ఎన్నడూ లేనంత స్థాయి లో వరద ముంపునకు గురి కావడంతో ఆయన కలెక్టరేట్‌లోనే గత వారం రోజులుగా ఉంటున్నా రు. బాత్రూం సదుపాయం ఉన్న బస్సును కలెక్టరేట్ ఆవరణలో పెట్టి ఆయన అందులోనే పడుకొంటున్నారు. పండగ రోజు కూడా అక్కడే ఉండిపోవాలని ఆయన నిశ్చయించారు. వరద సహాయక కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో తాను పక్కకు వెళ్తే మళ్లీ అవి గాడితప్పే ప్రమాదం ఉందన్నారు. బాధితులకు లేని పండగ మనకెందుకని ఆయన వ్యాఖ్యానించినట్లు ఒక మంత్రి చెప్పారు. కలెక్టరేట్ ఆవరణలోనే ఒక చోట వినాయకుడి విగ్రహం పెట్టి శనివారం అక్కడే పూజ చేయాలని నిర్ణయించారు. పూజ ఏర్పాట్లు చూడటానికి కనకదుర్గ ఆలయానికి చెందిన అర్చకులు కలెక్టరేట్‌కు శుక్రవారం వచ్చారు.

# మోదీ, బాబు అండగా ఉంటారు

కౌలుకు తీసుకుని వరి సాగు చేశానని, బుడమేరు వరదతో మునిగి పోయి కుళ్లిపోయిందని తెలిపారు. కేంద్ర మంత్రికి వరి దుబ్బులను చూపించారు. భూ యజమానికి రూ.15 వేలు కౌలు ముందుగానే చెల్లించామని చెప్పారు. మరో రైతు చదలవాడ కృష్ణారావు మాట్లాడుతూ.. తాను పది ఎకరాలు కౌలు తీసుకుని వరి సాగు చేస్తున్నానని, పంట మొత్తం వరదలకు పూర్తిగా మునిగి నష్టపోయాయని కన్నీటి పర్యంతమయ్యారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, రోడ్డున పడ్డానని, ఆదుకోవాలని వేడుకున్నారు. కేంద్ర మంత్రి చౌహాన్ మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై తనకు సంపూర్ణ అవగా హన ఉందన్నారు. నీళ్లు నిలవడం వల్ల పంట దెబ్బతిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతులకు అన్నీ సమకూరుస్తామని చెప్పారు. తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్) రూ.3400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయని చెప్పా రు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా ఉన్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం పీఎం ఫసల్ బీమా యోజన పథకానికి ప్రీమియం కట్టకపోవటంతో రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. వరద నష్టం వివరాలను ప్రధానికి తెలుపుతానన్నారు. సీఎం చంద్రబాబు సున్నితంగా ఆలోచిస్తారని, మాట్లాడుతున్నప్పుడు ఆయన కళ్లల్లో కన్నీరు వచ్చిందన్నారు.

**'బుడమేరు'కు నిధులివ్వండి: సాగునీటి వినియోగదారుల సమాఖ్య వినతి**

బుడమేరు కాలువ పనులకు నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య కో రింది. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడు తూ.. భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకుండా బుడమేరు కాలువ పనులు చేపట్టాల్సి ఉందని, ఇందుకు కేంద్రం నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# ఆదిమూలంపై అత్యాచారం కేసు



అంశాలనం నిర్ధారించుకోవడంతో పాటు ఫిర్యాదు వెనుక కుట్ర జరిగిందా? అన్న కోణంలో కూడా దర్యాప్తు సాగుతున్నట్టు సమాచారం. అధికార పార్టీ మహిళా నేత ఫిర్యాదు కావడంతో కేసును అత్యంత ప్రాధాన్యంగా భావించి ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచి, క్రైమ్ విభాగాలతో కూడా సమన్వయం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే, బాధిత మహిళ గది నుంచి రిసెప్షన్ వద్దకు రెండు సార్లు వచ్చి వెళ్లిన దృశ్యాలు హెూటల్ సీసీ టీవీ కెమెరాలో రికార్డయినట్టు తెలిసింది. ఆ దృశ్యాలు స్పష్టంగా ఉన్నాయని సమాచారం. దీంతో సంబంధిత హార్డ్ డిస్కును స్వాధీనం చేసుకున్న పోలీసులు దాన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నట్టు తెలిసింది.



## ఆర్య వైశ్యులు సమాజ సేవలో ముందుండాలి.

### -ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు.

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:సెప్టెంబర్ 06:ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందు ఉండి సేవా గుణాన్ని కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన సందర్భంగా అవోపా ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పేదల సేవలో తాను ఎల్లపుడూ ముందు వుంటానని వైశ్యులలో పేదలకు దాతల సహాయం తో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రులు శాంతి యుతంగా, పెద్దయెత్తున నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. రాబోయే కాలంలో సంఘ కార్యక్రమాలు అన్ని కులాల వారికి ఉపయోగపడేలా ఆలోచనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్ ,జిల్లా అవోపా అధ్యక్ష కార్యదర్శులు రాజమౌళి, సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు గుండా ప్రభాకర్, అవోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## ఆసిఫాబాద్ జెన్నూర్ లో ఇటీవలే ముస్లిం లపై దాడులకు పాల్పడినా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదు.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 6 జను సముద్రం న్యూస్. ఎస్బీ.గుల్షన్, ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు, కొడంగల్ ఆసిఫాబాద్ జెన్నూర్ లో ఇటీవలే ముస్లిం లపై దాడులకు పాల్పడినా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 9 నెలల్లో ఇలాంటి సంఘటలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కాకుండా బీజేపీ పాలన తీరులో కనిపిస్తుంది. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదు. మస్జీద్ లలో చొరబడి దాడులకు పాల్పడటం హేయమైన చర్య. చట్టాన్ని చేతుల్లో కి తీసుకొని దాడులకు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి. సెక్యూలర్ పార్టీ అని చెబుతున్నా కాంగ్రెస్ కు ఇలాంటి సంఘటలు కనిపించడం లేదా..? తెలంగాణ రాష్ట్రం లో ముస్లిం లపై దాడులకు పాల్పడితే సహించేది లేదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎంఐఎం ఆధ్వర్యంలో ఆందోళన లు, ధర్నా లు చేయాల్సి వస్తోంది. సమావేశం లో సయ్యద్ ముస్తఫా, షేక్ అబిద్, ఎండీ.మూర్తజా, షేక్ రోమన్, ఎండీ.అజర్, ఎండీ.సర్తజ్ హుస్సేన్, ఎండీ.జఫర్ ఖాన్, ఎండీ.అర్షద్, ఎండీ.ఎజాజ్, రమేశ్ నాయక్, సయ్యద్ అర్షద్ అలీ ఖద్రి పాల్గొన్నారు.



## జిట్టా పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వారితో పాటు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,నాయకులు బిస్కుంట్ల సత్యనారాయణ,బెండ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## జిట్టా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర ఉద్యమకారుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఉద్యమ పాటలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ జాదవ్,రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ రాజేష్ నాయక్,రాష్ట్ర నాయకులు రాములు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్,ప్రధాన కార్యదర్శి లింగా నాయక్,టౌన్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్,సీనియర్ నాయకులు వెంకటేష్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు దేవేందర్ నాయక్,శ్రీను నాయక్,సరవన్ నాయక్, రమేష్, సతీష్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈ దారి రహదారి కాదు నరకదారి... అంతా గుంతల మయం.

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు.







ఎన్నిసార్లు పేపర్లలో వార్త కథనాలు వచ్చిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం.

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామంలో మెయిన్ సెంటర్ నందు చెరువుకు సంబంధించిన కాలువ ఉంటుంది. ఆ కాలువ నుండి నీళ్లు వెళ్లే మార్గం లేక ఆ చెరువు వాటర్ అంతా ప్రధాన రహదారిపై ప్రవహిస్తుండగా వెహికల్స్ వెళుతున్నప్పుడు వస్తున్నప్పుడు రోడ్డు డ్యామేజ్ అవుతుంది ఆ కాలువకు మరమ్మత్తులు చేయించే నాధుడు లేకపాయ...గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఇరుప మమత తన సొంత డబ్బులతో రెండు మూడుసార్లు మనుషులతో శుభ్రం చేయించి చెరువు వాటర్ ను బయటకు పంపించడం జరిగింది. సర్పంచుల పదవీకాలం అయిపోయినాక ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచింది. వాహనదారుల ప్రాణాలు పోతున్న పట్టించుకోవడం లేదు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలకు శాశ్వత పరిష్కారం దొరకడం లేదు బయ్యారం పిఎస్ సీఐ రవికుమార్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి ఎస్పీ గారి ఆదేశాల మేరకు కొంత మరమ్మతులు చేయించడం జరిగింది. అయినా ఇల్లందు ప్రధాన రహదారి గంధంపల్లి సెంటర్ నందు పూర్తిగా డామేజ్ అయింది. గ్రామపంచాయతీలలో నిధులు లేక స్పెషల్ ఆఫీసర్ల జేబు లు ఖాళీ.... రోడ్డుకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు దక్కుతుంది. ప్రధాన రహదారిపై ఎమ్మెల్యేల కాన వాయి ఎంపీల కానవాయి తరచూ తిరుగుతూ ఉంటాయి. భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు ఇసుక టిప్పర్లు బొగ్గు లారీలు తరచూ అతి వేగంగా తిరుగుతూ ఉంటాయి. రహదారికి మోక్షం ఎప్పుడో అధికారులు పట్టించుకునే పాపన పోలే, రాజకీయ నాయకులు పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఈ గుంతల వల్ల ప్రజలు ఎన్నో ప్రాణాలు కోల్పోయారు రాత్రి సమయంలో రోడ్డు గురించి అవగాహన లేని వాహనదారులు అతివేగంగా వచ్చి సడన్ బ్రేక్ వేయడం వల్ల బండ్లు తిరిగి పడిపోతున్నాయి,అయినా ప్రభుత్వం, అధికారులు పట్టి పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా మహబూబాద్ జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చొరవ చూపించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని,సెంటర్ పక్కనే ఉన్న చెరువుకు సంబంధించిన కాలువను శుభ్రం వాహనదారులు గంధం పల్లి కొత్తపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ఏఐకేఎంఎస్ డిమాండ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం లో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని నష్టపోయిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని పంటల భీమా పథకాన్ని తక్షణమే అమలు చేసి నష్టపరిహారం అందించాలని తెగిపోయిన కుంటలు చెరువులు, చెక్ డాం లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని నీటి కోతకు గురైన ఇసుక మేటలు పెట్టిన గోతులు పడిన పంట పొలాల చదును కోసం లక్ష రూపాయల చొప్పున సహాయంగా అందించాలని మరణించిన వారికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తదితర డిమాండ్లతో అఖిలభారత రైతు కూలీ సంఘం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల తహసిల్దార్ కి పై డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బట్టు వెంకన్న లు మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా అనేక కుంటలు చెరువులు తెగిపోవడంతో భారీ వరదలతో పంట పొలాలు తో పాటు ఇండ్లు నీట మునిగి భారీ నష్టం సంభవించింది భారీ వర్షం వలన వరి మొక్కజొన్న పత్తి మిర్చి పంటలు దెబ్బతిన్నాయి ఎంతో ఆశతో ఉన్న రైతుకు కన్నీళ్లు మిగిల్చాయి వారిని ప్రభుత్వము తక్షణమే ఆదుకోవాలని సమగ్ర సర్వే నిర్వహించి నష్ట పరిహారము వెంటనే చెల్లించాలని ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద వెంటనే ఇండ్లు కట్టించి ఇవ్వాలనివారు తెగిన కుంటల చెరువులను వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య అఖిలభారత రైతుకూలీ సంఘం మండల నాయకులు అన్నారపు హనుమంతు బబ్బురి వెంకన్న వీరబోయిన యాదగిరి కోలకొండ వెంకన్న రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు విప్లవ అభివందనాలతో అఖిల భారత రైతు కూలీ సంఘం కేసముద్రం మండల కార్యవర్గం

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

### వాగుదాటి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే

### కోతకు గురైన రోడ్ల, పంట పొలాల పరిశీలన

### మెరుగైన విద్యాను అందించాలి

### డిఈతో మాట్లాడి తాత్కాలిక రోడ్లు వేయాలని ఆదేశం



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 6 ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురైన రోడ్లను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు శుక్రవారం పరిశీలించారు.ఇంద్రవెల్లి మండలంలోని ఆంజి గ్రామంలో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చట్టించి బోర్డుపై ప్రశ్న ఇచ్చి సమాధానం రాబట్టు కున్నారు.పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం 15 లక్షలు మంజూరు చేశారు.అనంతరం వడగావ్ గ్రామంలో పర్యటించారు.జెండా గూడా గ్రామస్తులు ఎమ్మెల్యేను కలసి బ్రిడ్జి నిర్మాణం చేయాలనీ కోరగా..డిఈతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే ఖర్చుల నివేదికలు తమకు ఇవ్వాలని ఆదేశించారు.గ్రామస్తులతో కలసి వాగు దాటి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.లాల్-టెక్డి సమీపంలోని కోతకు గురైన రోడ్డును పరిశీలించారు.జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో ఫోన్ లో మాట్లాడి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించాలని కోరారు.రాకపోకల కోసం తాత్కాలిక రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.పంట పొలంలోకి వెళ్లి రైతుతో మాట్లాడి పంట నష్టంపై అరా తిశారు.అనంతరం పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని,రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ తో మాట్లాడి రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.రైతు రుణమాఫీ విషయంలో రైతులేవరు ఆందోళనకు గురి కావొద్దని, ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ గణపురం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఘణపురపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్లో 50 మంది ముస్లిం కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరియు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగింది మహబూబాబాద్ జిల్లాల్లో పకృతి విలయతాండము మూలంగా నష్టపోయిన కుటుంబాలకు చేయూతనిస్తున్న ఘణపురపు సేవా ట్రస్ట్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన (డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ )సీనియర్ కోర్టు సివిల్ జడ్జిసి. సురేష్ మరియు మహబూబాబాద్ సీనియర్ అసిస్టెంట్ సివిల్ జడ్జి,అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యు .తిరుపతి ( డిస్టిక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్) చిలుకమారు వెంకటేశ్వర్లు) ఘణపురపు సేవా ట్రస్ట్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ట్రస్టు సేవ చైర్మన్ ఘణపురపు సుభాషిని గారు గణపరపు సేవా ట్రస్ట్ మెంబర్ధరా ధరా ఇందుభారతి మాందాటి శ్రీనివాస్ మహబూబాబాద్ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ ఘణపురపు సేవా ట్రస్టు మానవసేవే-మాధవ సేవగా భావిస్తూ చేస్తున్న ఈ కార్యక్రమంలో నేను భాగస్వామ్య అయినందుకు ఘణపురపు సేవా ట్రస్టుకు అభినందనలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న ఘణపురపు సుభాషిని అంజయ్య దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద కుమారుడు డా,, అన్వేష్ లక్ష్మి తేజస్విని చిన్న కుమారుడు డా,, అరవింద్ రమ్యశ్రీ కూతురు నవ్య శైలేష్ వీరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వీరు చేయబోయే సేవా కార్యక్రమాలకు మా యొక్క సహాయం ఎల్లవేళలా ఉంటుందని భావిస్తున్నా యు .తిరుపతి మాట్లాడుతూ ఘనపురపు సేవా ట్రస్టుకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారికి అభినందనలు తెలుపుతున్నాను. మరియు చిలకామారి వెంకటేశ్వర్లు కూడా ఘనపురపు సేవా ట్రస్ట్ కు అభినందనలు తెలుపుతూ నా యొక్క సహాయకారాలు ఉంటాయని కోరారు..ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారము అందించిన తక్కెళ్ళపల్లి విజిత ప్రభాకర్ రావు (విద్యా భారతి టెక్నో స్కూల్) చిలకమారు వెంకటేశ్వర్లు (డిస్టిక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్) మరియు వేంశెట్టి చంద్రయ్య పారిజాత జ్యువెలర్స్ గార్లకు ఘణపురపు సేవా ట్రస్ట్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నాము ఘణపురపు ట్రస్ట్ సేవా వ్యవస్థాపకులు ఘణపురపు అంజయ్య మరియు ఘణపురపు సేవా ట్రస్ట్ చైర్మన్ సుభాషిని ఘణపురపు సేవా ట్రస్ట్ డైరెక్టర్ మాందాటి శ్రీనివాస్ మరియు ఘణపురపు సేవా ట్రస్ట్ డైరెక్టర్ ధరా ఇందు భారతి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్ టి పి సి సి సోషల్ మీడియా కార్యదర్శిఅంబాల శివకుమార్ టిపిసిసి ఓబిసి కోఆర్డినేటర్ పింగ్రాల రామదాసు ఈ కార్యక్రమంలో పంజాల యాకయ్య గాంధీ వీరన్న ప్రవీణ్ రాము నాసర్ మొహమ్మద్ హలీం సలీం పాల్గొన్నారు..

## రెడ్ క్రాస్ సంస్థ ద్వారా వరద బాధితులకు నిత్యవసర సరుకులు .సీనియర్ సివిల్ జడ్జి సురేష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మహబూబాబాద్ జిల్లాలో గత శని ఆదివారాల్లో సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులకు అందజేయుటకు జిల్లా న్యాసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దాతలను సమీకరించడం వారి ద్వారా నిత్యవ సరాలను సేకరించి బాధితులకు పంపిణీ చేయు ఉద్దేశ్యంతో, రెడ్ క్రాస్ సంస్థ, మహబూబాబాద్ శాఖ వారిని సంప్రదించగా చైర్మన్ పురిగళ్ల వరప్రసాద్, వైస్ చైర్మన్ డా.నెహ్రూ, మెంబెర్ వెంకన్నలు హాజరయి నిత్యావసరాలు ఆందజేయడం జరిగింది. ఈ నిత్యవ సరాలను రెవిన్యూ అధికారుల ద్వారా బాధితులకు అందజేయనున్నట్లు జడ్జి చెప్పారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, కోర్ట్ పరిపాలనా అధికారి క్రాంతికుమార్ పాల్గొన్నారు.



## నర్సింగ్ విద్యకు చిరునామా... 'మారుతి నర్సింగ్ కళాశాల'

### – యువతకు స్ఫూర్తిదాయకం 'డా.ఎస్.ఎల్.కాంతారావు'

### – ఎందరో విద్యార్థినులకు బంగారు భవిష్యత్తు కల్పించిన కలియుగదైవం

**భద్రాచలం ఏజన్సీలో నర్సింగ్ విద్యకు చిరునామా మారుతి నర్సింగ్ కళాశాల నిలిచిందంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వ వైద్యుడిగా సేవలందించి అదే ఆసుపత్రికి సూపరిండెంట్గా విధులు నిర్వహించారు. తాను సమాజానికి ముఖ్యంగా ఏజన్సీ ప్రాంత పేద, ఆదివాసీ గిరిజనులకు ఏదో చేయాలనే సంకల్పంతో 'మారుతి నర్సింగ్ కళాశాల'ను స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించారు... కల్పిస్తున్నారు. స్ఫూర్తి ప్రధాత, పేదల పక్షపాతి, సేవాతత్పరులు, మానవతావాది డా.ఎస్.ఎల్.కాంతారావు గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం.**



జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 06 (భద్రాచలం)

ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో ప్రభుత్వ వైద్యుడిగా సేవలందించి అనంతరం అదే ఆసుపత్రి సూపరిండెంట్గా విధులు నిర్వహించారు. డా.ఎస్.ఎల్.కాంతారావు,. అనంతరం ఏజన్సీ ప్రాంత యువత భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు 'మారుతి. నర్సింగ్ కళాశాల'ను స్థాపించారు. నాటి నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీష్ ఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది విద్యార్థినులకు కళాశాల ద్వారా నర్సింగ్ విద్యనందించారు. అందిస్తూనే ఉన్నారు. 'మారుతి నర్సింగ్ కళాశాల'లో విద్యనభ్యసించిన విద్యార్థినులు ఎంతో మంది నేడు దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారనేది అక్షర సత్యం.

### నర్సింగ్ విద్యకు చిరునామా... 'మారుతి నర్సింగ్ కళాశాల'

విద్యార్థినులు జీవితంలో త్వరగా స్థిరపడాలంటే ముందుగా వారు ఎంచుకునేది నర్సింగ్ విద్యనే. ఏజన్సీ ప్రాంతంలో నర్సింగ్ విద్యకు చిరునామాగా 'మారుతి నర్సింగ్ కళాశాల' నిలిచిందని చెప్పవచ్చు. మారుమూల ఏజన్సీ ప్రాంతంలో నర్సింగ్ విద్యపై మక్కువ ఉండి, చదివేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా... సాయమంటే లేదు, కాదు అనే మాట కూడా చెప్పని, చెప్పలేని డా.ఎస్.ఎల్.కాంతారావు సార్ అండగా ఉండగా మేము ఎలాగైనా నర్సింగ్ విద్యను అభ్యసిస్తామని నేడు ఎంతో మంది మారుమూల పేద, ఆదివాసీ గిరిజన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో చెబుతున్నారంటే అతిశయోక్తి కాదు. విద్యార్థుల భవిష్యత్ గురించి అనుక్షణం పరితపించే గొప్ప వ్యక్తి డా.ఎస్.ఎల్.కాంతారావు. క్రమశిక్షణ, చదువు విషయంలో ఎంతో కఠినంగా ఉంటారని ఇదంతా తమ భవిష్యత్ గురించేనని పలువురు కళాశాల విద్యార్థినులు అభిప్రాయపడటం గమనార్హం. మారుతి కళాశాల అంటే మనదే... అనే విధంగా ఈ ప్రాంత ప్రజలు, నర్సింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భావిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ముమ్మందు కూడా 'మారుతి నర్సింగ్ కళాశాల' ద్వారా ఏజన్సీ ప్రాంత యువతకు మంచి భవిష్యత్తు ప్రసాదించాలని ఈ ప్రాంత ప్రజానీకం ఆకాంక్షిస్తుంది.




## మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం"

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మహబూబాబాద్ జిల్లా టౌన్ లో నూతన చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద సూచించారు. జె ఎన్ టి యు, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ ఇన్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నూతన చట్టాలు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ సునంద గారు మాట్లాడుతూ మహిళలు బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని అన్నారు. సోషల్ మీడియా వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.మీకు ఎలాంటి ఆపద కలిగిన డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని కోరారు. మహిళల ప్రయాణ సమయంలో ఆపద ఎదురైనపుడు టి – సేఫ్ ఆప్ వినియోగించుకోవాలి.మహిళలకు గాని విద్యార్థులకు గాని ఆపదలో ఉన్నప్పుడు షీ టీం నెంబర్ అయినటువంటి 8712656935,7901142009 నెంబర్లకు నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె ఎన్ టి యు, ప్రిన్సిపాల్ . బలరాం నాయక్ మరియు వారి అధ్యాపక సిబ్బంది షీ టీం స్టాఫ్ అరుణ, కిరణ్మయి, భరోసా సెంటర్ జయశ్రీ మరియు రేణుక, ఏ హెచ్ టి యు యూనిట్ ఉమెన్ పి సి సుప్రజా పాల్గొన్నారు.



## కళాకారుడి కుటుంబాన్ని పరామర్శించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు.

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 6 : – మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు, ప్రముఖ కళాకారుడు కందుకూరి గంగరాజు చారి (90) అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, మండల అధ్యక్షుడు రావట్ల వెంకటాచారి, జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి, మండల కార్యదర్శి విసిగ్నాచారి, చారి, మండల నాయకులు తాటికొండ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## బారి వర్షాల వల్ల వదర ప్రవాహానికి రైల్వే ట్రాక్ తెగిపోవడంతో

## నష్టపోయిన రైతుల కోసం సౌత్ సెంట్రల్ డివిజనల్ మేనేజర్ ని కలిసిన ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రధాని జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్సికింద్రాబాద్ లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ ని కలిసి మొన్న కురిసినటువంటి భారీ వర్షాల కారణంగా రైల్వే ట్రాక్ మొత్తం కొట్టుకుపోవడం జరిగింది ప్రతిసారి ఇలా వర్షాలు పడడం రైల్వే ట్రాక్లు కొట్టుకపోవడం రైతులు చాలా వరకు నష్టపోవడం జరుగుతుంది కాబట్టి,నష్ట పోయిన రైతులకు కూడా వారి నుండి నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు ట్రాక్ అలాగే రైతులకు అండర్ పాస్ లేక ఇబ్బందులు పడుతున్నారు కావున రైల్వే అండర్ బ్రిడ్జి లు వాహనాలు పోయేలా నిర్మించాలని వారిని కోరడం జరిగింది మళ్లీ వర్షాలు పడక ముందే వీటి పైన చర్యలు తీసుకొని తక్షణమే ఈ యొక్క అండర్ బ్రిడ్జిలను సాంక్షన్ చేపించి మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి రైతులను నష్టపోకుండా చూడాలని, భారీ వర్షాలు పడ్డ సరే నష్టం జరగకుండా ఇలాంటి మళ్ళి ఇలాంటి సంఘటనలు పున్నారావృతం కాకుండా చూడాలన్నారు కోరారు.దానికి వారు సానుకూలంగా స్పందించారు.అండర్ పాస్ లు మరియు ఆర్వోబి నిర్మించాలని కోరడం జరిగింది.మొన్న జరిగిన రైల్వే ట్రాక్ వల్ల ట్రైన్లో ప్రయాణికులు ఇబ్బంది పడితే వారికి ఆహారం మెడికల్ మరియు వసతి కల్పించడం మాకు చాలా సంతోష కరం మీకు అన్ని విధాలుగా మనుంచి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు, నియోజకవర్గంలోనే కొన్ని పెద్ద పెద్ద చెరువుల ఆయకట్టాలు తెగిపోవడంతో ప్రతిసారి రైల్వే ట్రాక్ తెగడం జరుగుతుంది కాబట్టి గ్రామాల్లో ఉండే చెరువు కట్టల మీద దృష్టి పెట్టి బిర్జులను నిర్మిస్తే ఇలాంటి సంఘటనలో మళ్ళీ జరగకుండా ఉంటాయన్నారు, ఈ వర్షాల వల్ల రైల్వే ట్రాక్ తెగడంతో ప్రతిసారి రైతులు భారీ నష్టాన్ని చెవి చూస్తున్నారాని రైల్వే డివిజనల్ మేనేజర్ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి

## ఈ నెల 11న చలో జంతర్ మంతర్ ఢిల్లీ జయప్రదం చేయండి

### తెలుగు రాష్ట్రాలలో ఈ నెల 11న ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వండి

### రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 6 ఖానాపూర్ నియోజకవర్గంలో నిమంచిర్యాల జిల్లా కేంద్రంలో గల డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కార్యక్రమములో భాగంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో ఈ నెల 11న ఎంపి, ఎంఎల్ఏ, మంత్రులకు ఇతర ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందనీ అదేవిధంగాఅదేవిధంగా చలో జంతర్ మంతర్ ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ కోరారు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వెనక్కు తీసుకోవాలని చట్టబద్ధత లేని తీర్పు కాబట్టి రాజ్యాంగ పరిధిలో చట్టం కుల గనాన చేసి జనాభా దామాషా పద్ధతిలో చేయాలని గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు చట్ట బద్ధంగా చేయడానికి నరేంద్ర మోడి గారికి దమ్ములేదా అని ప్రశ్నించారుదొడ్డి దారిన దళిత గిరిజన బౌజనులను బయొందాళనకు గురిచేయడానికే తప్ప అందులో ఏమి లేదని అన్నారుదమ్ముంటే సుప్రీం కోర్టు నుంచి రాష్ట్ర పతి పార్లమెంటరీ అసెంబ్లీ మరియు రాష్ట్ర పతి ప్రధాన మంత్రి ముఖ్య మంతులను మంత్రులను ఐఏఎస్, ఐపిస్, ఐఎఫ్ఎస్ ఉన్నత పదవులను వర్గీకరణ లో భాగం చేసే దమ్ముందా అన్నారు అక్కడి నుండి అమలు చేయాలని గవ్వల శ్రీకాంత్ అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్ నేతలని మాహర్ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు జాడి రాజేష్ వంచిత్ బహుజన్ ఆఘాడి (విభిఏ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంబరి ప్రశాంత్ జిల్లా కార్యదర్శి మేసినేని చంద్రయ్య, జిల్లా నాయకులు జునుగూరు లక్ష్మణ్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విద్యార్థి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోతారాజుల అశ్విత్ జిల్లా నాయకులు దొంతుల మహేష్, కొండు అజయ్ తదితరులు పాల్గొన్నారు



### కుండపోత వర్షాలకు నిండుకుండలుగా మారిన చెరువులు - కుంటలు

జన సముద్రం విలేఖరిచిన్నకోడూరు మండలం సెప్టెంబర్ 6 చిన్నకోడూరు మండలంలోని పలు గ్రామాలలో కుంటలు చెరువులు, గతం వారం రోజుల నుంచి కురుస్తున్నటువంటి కుండపోత వర్షాలకు, వాగులు పొర్లి,, కుంటలు నిండి మత్తడులు దుముకుతున్నాయి. మండలంలోని ప్రతి కుంటలు చెరువులు అలుగులు పా రుతున్నాయి. చిన్నకోడూరు మండల శివారులో గల,చర్ల అంకిరెడ్డిపల్లె గ్రామ పరిధిలో ఉన్న సిద్దిపేట జిల్లాలోనే పెద్దదైన – "శనిగరం చెరువు– ప్రాజెక్టు" పూర్తిగా నిండినది. దాని తరువాత అతిపెద్దదయిన "చిన్నకోడూరు చెరువు" నిన్నటి నుండి పొంగి పొర్లుతున్నది. ఇంకా ఇతర గ్రామాలలోని అన్ని చెరువులు, కుంటలు నిండిపోయాయి. మెట్టుపల్లి గ్రామములో, అతి అరుదుగా నిండే అటువంటి" "మెట్టుపల్లి కుంట " మత్తడి పారుతున్నది. రేపు జరుపుకోబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా, ప్రజలందరూ ఆహ్లాదంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. స్వయంగా విఘ్నేశుడే, నవరాత్రుల తర్వాత జరుపుకోబోయే నిమజ్జన కార్యక్రమం కు కుంటలు, చెరువులు నింపాడని, అది దైవ సంకల్పం అని ప్రజలందరూ అనుకుంటున్నారు. రేపటి నుంచి జరుపుకోబోయే గణేష విగ్రహ ఉత్సవ మండపాలలో యువకుల ఉత్సాహం రెట్టింపైనది.



### అత్యాచారం, హత్యాయత్నం చేసిన వ్యక్తిని ఉరి తీయాలి

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 6,మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో న్యాయం కోసం ఆదివాసీలు కదం తొక్కారు. అత్యాచారం హత్యాయత్నం చేసిన వ్యక్తిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాండూరు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ కు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ఆదివాసిలు మాట్లాడుతూ గత నెల 31వ తేదీన ఒక ఆదివాసి మహిళ రాఖీ కట్టడానికి ఆటోలో జైనూర్ సమీపంలోని ఒక గూడెం కు ఆటోలో వెళ్లగా ఆటో డ్రైవర్ నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేయడానికి ప్రయత్నించి చనిపోయింది అనుకోని అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఉన్న మహిళను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వాస్తవం ఒకలా ఉంటే ట్విట్టర్ లో సోషల్ మీడియాలో ఆదివాసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజలు సంఘంలో జరుగుతున్న విషయాలను గ్రహించి జాగ్రత్తగా ఉండాలని మనం ఏం చేస్తున్నాం ఎంత సంపాదిస్తున్నాం అనేది కాకుండా మహిళలకు, విద్యార్థులకు మనకు తెలిసిన విషయాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, మాజీ కోల వార్ సేవా సంఘం అధ్యక్షులు బోగారపు సంతోష్, మాజీ సర్పంచ్ మణికుమార్, చిలకయ్య, ఊరడి మహేష్,తదితరులు పాల్గొన్నారు.



## చంద్రయ్య సేవలు మరువలేనివి

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

సెప్టెంబర్ 06(జనసముద్రంన్యూస్ చింతపల్లి) బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో శుక్రవారం జరిగిన చంద్రయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రయ్య చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రవీంద్రకుమార్ మాట్లాడుతూ చంద్రయ్య గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ తలలో నాలుకలాగా, ప్రజలలో ఒకడిగా, ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. చంద్రయ్య లేని లోటు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, భౌతికంగా ఆయన మన ముందు లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఉజ్జిని విద్యాసాగర్ రావు, వింజమూరు రవి, దండేటికర్ విజయ ప్రసాద్, దండేటికర్ మోహన్, బిచ్చ నాయక్, ఆరెకంటి రాధాకృష్ణ, ఏ జంగయ్య, వీరయ్య, శంకరయ్య, పోలే చిన్న, విజయ్ కుమార్, భార్గవ్, మురళీ, లక్ష్మయ్య, వీరేష్, సంజీవ, వెంకటయ్య, అబ్బయ్య, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



### సీనియర్ కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి జనసముద్రం సెప్టెంబర్ 6:

మండలంలో పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ అంబడిపూడి రంగయ్య అనారోగ్యంతో గురువారం స్వర్గస్తులయ్యారు. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,వ్యక్తిగతంగా నాకు అనేక సలహాలు ఇచ్చి ముందు నడిపించిన వ్యక్తి అని, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మీకు నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు, అంబడిపూడి సుధాకర్, ఎస్ కెఫతే మహమ్మద్, వల్లం కొండ బ్రహ్మం, బోడెపుడి కృష్ణయ్య, గుంటుపల్లి శోభన్ బాబు,బానోతు నరసింహ నాయక్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, తోటకూరి భద్రయ్య అంబటిపూడి ప్రభాకర్, అంబడపూడి అప్పయ్య అంబటిపూడి సత్యం, బొ గ్గారపు రామచంద్రయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

జన సముద్రం దినపత్రిక ప్రతినిధి, 6 సెప్టెంబర్ 2024 మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ఐబి చౌరస్తాలో అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంజనిపుత్ర ఎస్టేట్స్ సహకారంతో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ 19 వ సంవత్సరం ఉచిత మట్టి గణపతులు మరియు మొక్కలు మొత్తం 1116 ఉండగా నేటి రోజున 650 పంపిణీ చేశారు. మరలా రేపు ఉదయం శనివారం రోజున విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్, ఏపీవో నందన్ కుమార్, ఈసీ సత్యనారాయణ, స్థానిక సీనియర్ నాయకులు సల్వాజి మహేందర్ రావు, సూరం రవీందర్, ఎల్క రామన్న, చిలువేరు శేషగిరి,బోనగిరి చంద్రశేఖర్, కృష్ణదేవరాయలు బియ్యాల నిఖిల్, అభినవ సేవా సంస్థ సభ్యులు పొట్లపల్లి రాజ్ కిరణ్, వేముర్ల ప్రవీణ్, కుమార్, కాసం భాస్కర్, కోంకుముట్టి సత్యనారాయణ, సామ రమేష్, తొగరి శ్రీనివాస్, హనుమండ్ల విక్రమ్,వినయ్,సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 6,

తాండూర్ తెలంగాణ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశంతో 50 మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని లైన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు . ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుటలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొమ్మ బాపురెడ్డి, సెక్రెటరీ, ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, ఉపాధ్యక్షులు దేవరకొండ రాజన్న, ఎలుక రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం :- టిఆర్ఎస్ నాయకులు

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 రాష్ట్రస్థాయి ఉత్తమ హెచ్ ఎం గా అవార్డు పొందిన జన్నారం మండలంలోని అక్క పెల్లి గూడ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం జాజాల శ్రీనివాస్ ను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మధ్యాహ్నం వారు ఆ పాఠశాలలో హెచ్ఎం ను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మున్వర్ అలీ ఖాన్, ఫజల్ ఖాన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, వి. నరస గౌడ్, కే శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమం

చౌటుప్పల్ జనసముద్రంన్యూస్ సెప్టెంబర్ 6చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామస్తులు,యువకులు వినాయక చవితి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయాలని కోరగా వెంటనే స్పందించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ పంపించడం హర్షణీయమని అన్నారు.శుక్రవారం గ్రామస్తులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణికి ఫౌండేషన్ సభ్యులు పగిల్ల భిక్షం, వీరమల్ల కార్తీక్ పాటు గ్రామ పలువురు నాయకులు మట్టి వినాయక విగ్రహాలతో పాటు జ్యూట్ బ్యాగ్స్ లు పుస్తకాలను గ్రామస్తులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు,యువకులు మాట్లాడుతూ లికస్తూరి శ్రీ చరణ్ గారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని పర్యావరణాన్ని కాపాడదామని ఒక దృఢ సంకల్పంతో మట్టి వినాయక పంపిణీ కార్యక్రమం కస్తూరి ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు దాదాపు పదివేల విగ్రహాలను ప్రతి సంవత్సరం పంపిణీ చేయడం జరుగుతుంది. అడగని మా గ్రామానికి మట్టి వినాయక విగ్రహాలను పంపించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను . ఈ కార్యక్రమానికి సహకరించిన లక్ష్మికాంత్ అన్న గారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మాచర్ల సంతోష్ కుమార్. కొలను మధుసూదన్, గుర్రం రాఘవేంద్ర. ఎర్రకుంటవెంకటేశం, ఎల్ల మురళి, యువరాజు ,నరేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని, ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ

### ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

కామేపల్లి జనసముద్రం సెప్టెంబర్ 6:మండలంలోగత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వరదలు ఉధృతంగా వచ్చి ప్రాణ, పంట, ఆస్తి నష్టాలు జరిగాయని, తుఫాను వరద బాధితులను ఆదుకోవాలని ఖమ్మం జిల్లా కామేపల్లి మండల తహసిల్దార్ కు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కామేపల్లి మండలంలో బుగ్గవాగు, నిమ్మవాగు పొంగిపొర్లి మిర్చి, వరి, పత్తి పైర్లు నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. అనేక చెరువులు అలుగులు కొట్టుకొని పోయాయన్నారు. మండల వ్యాప్తంగా పంట నష్ట సర్వేలను వెంటనే చేపట్టాలని, ఆహార పంటలకు ఎకరాకు 25000, వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్తి నష్టం జరిగిన వారికి ఆస్తి నష్టం అంచనా వేసి తగిన పరిహారం అందించాలని, ఇల్లు కూలిపోయిన వారికి ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా చెరువులు అలుగులు కొట్టుకొనిపోయి మత్స్యశాఖ సంఘాల వారికి నష్టం జరిగిందని వాటిని కూడా




అంచనా వేసి నష్టపరిహారం అందించాలన్నారు. వెంటనే సమగ్రమైన సర్వే నిర్వహించాలని తహసీల్దారుకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి సబ్ డివిజన్ నాయకులు కోలా అప్పారావు, ఆంగోతు లాలు, కోలా దర్గయ్య, గుగులోత్ భీమ్ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ 23వ వార్డ్ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్, మహిళా సాధికారత భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జనసముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం నిధుల నుండి నిర్మించిన కమ్యూనిటీ హాల్, మహిళా సాధికారత భవనాలను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొని భవనాలను మరియు కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈసందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ 2020 మున్సిపల్ ఎన్నికలలో ఈ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన పడిగెల రేణుక గారు నన్ను నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరించు వార్డు అభివృద్ధి కొరకు తన సహా శక్తుల కృషిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపించడం జరిగింది ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం,మహిళా భవనం,బీసీ కమ్యూనిటీ హాల్ భవనం, మహిళలకు స్వయ శక్తిగా ఎదగాలని కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అలాగే విద్యార్థుల కొరకు ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ సహకారంతో బోయవాడ ప్రభుత్వ పాఠశాలలో మోడల్ టాయిలెట్స్, వంటగది నిర్మాణం,డిజిటల్ క్లాస్ రూమ్ నిర్మించడం జరిగింది అలాగే వార్డులలో ప్రధాన వీధులలో ఐమాక్స్ లైట్లు అనేక సంక్షేమ పథకాలు వార్డు అభివృద్ధి కోసం చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయడం జరిగింది మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కు గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల వరకు పెంచడం జరిగింది. మరికొద్ది రోజులలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తాం మరియు నూతన రేషన్ కార్డులు ఇచ్చేటట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే ఎన్నికలలో పార్లమెంటు ఎన్నికలలో మమ్మల్ని ఇంత పెద్దలుగా ఆదరించి కాంగ్రెస్



పార్టీకి ఎక్కువ మెజార్టీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు వార్డు మహిళలు మంచినీళ్ల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే నెల రోజుల లోపల మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తంగళ్ళపల్లి రవికుమార్ వార్డు నాయకులు రవి వర్ధన్ కొల్లూరి రాజు ఈశ్వర్ బాబు నరేందర్ గోపెబాబు ప్రభాకర్ మహేందర్ నాగరాజు వేణు నర్సింగ్ రావు రవి రాజు మహేందర్ సాయి స్వామి పోచయ్య యాదగిరి రమేష్ భాస్కర్ మధు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 06:ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో నేడు ఎన్ ఎస్ ఎస్ మరియు ఎకో క్లబ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు చేయించారు. వినాయక చవితి పండుగ పర్యావరణ హితవరియని, భాద్రపద మాసం వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులలో మట్టి పేరుకు పోతుందని, బంక మన్నుతో వినాయకులను తయారు చేయడం వల్ల చెరువులు పూడిక తీసినట్లౌతుందని, వినాయక పూజకు ఉపయోగించే పత్రితో సహా పండుగ చివరి రోజు తిరిగి చెరువులలో నిమజ్జనం చేయడం వల్ల ఆ పత్రిలో ఉన్న ఔషద గుణాలు వల్ల చెరువు నీరు స్వచ్ఛంగా మారుతుందని అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సంగి రమేశ్ మాట్లాడుతూ హిందువుల పండుగలన్నింటి వెనుక సైన్స్ ఉంటుందని, ఆ కారణాలను అర్థం చేసుకుని మనం పడుగలను చేసుకోవాలని, అనవసర ఆర్భాటాలకు వెళ్ళకుండా పర్యావరణ హితంగా ఉంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సందేశాన్నందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు డా.జగన్,డా. ప్రదీప్, డా.హరిత కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## డిండిలో మట్టి వినాయకుల పంపిణీ

జనసముద్రం సెప్టెంబర్ 06: డిండి:-

పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఆమనగంటి అలివేలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మట్టి వినాయకుల ఉచిత పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తహసీల్దార్ ఆంజనేయులు,ఎంపిడిఓ దానియల్ పాల్గొని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరు పాటు పడాలని,మట్టి గణపతి మహా గణపతి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏటి రాధిక,బిజెపి దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ,పంచాయతీ సెక్రెటరీ జంగయ్య,పానుగంటి నర్సింహా,బాధమోని శ్రీనివాస్ గౌడ్ ఎలకుర్తి మల్లేష్,సముద్రాల రమేష్,సింకారు సైదా,వావిళ్ళ అంజి యాదవ్,సాయి గౌడ్,పోల వెంకటేష్,ముచర్ల విజయ్, శ్రీనివాస్,రమేష్,అర్జున్,గ్రామ పరిసర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం మండల కమిటీ సమావేశం :- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో సిపిఎం గ్రామ శాఖల ను ఏర్పాటు చేస్తామని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని పొన్కల్ లో సిపిఎం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇటీవల భారీ వర్షాలు పడ్డాయని, దీంతో ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. బాధిత ప్రజలను, రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలన్నీ చర్చించి భవిష్యత్తు మూడు సంవత్సరాల కొత్త శాఖ సెక్రెటరీ లను ఎన్నుకోవడం జరుగుతుంది. అట్లనే సిపిఎం మండల మహాసభ జరుపుకోవాలని తీర్మానించినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు





## పవర్ బోర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పవర్ బోర్ ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్ మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఎవరంటే బయ్యారం పోలీసులనే చెప్పాలి.

**వట్టేరు వాగు వరద నీరు ఉధృతితో .**

**మొట్లతిమ్మాపురం గ్రామానికి ఇతర గ్రామాలకు రాకపోకలకు అంతరాయం.**

**మొట్లతిమ్మాపురం గ్రామానికి పోలిసు శాఖ నుండి నిత్యావసర సరుకులు పంపిణీ.**

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6



మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం మొట్ల తిమ్మాపురం గ్రామంలో వట్టేరు వాగులో మీరు ఉధృతంగా ప్రవహించటంతో ఇతర గ్రామాలకు తిమ్మాపురానికి రాకపోకలు బంద్ అయ్యాయి గత వారం రోజులుగా బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలోని మొట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారిపై వట్టేరు వాగు గత ఐదురోజుల గా ఉధృతంగా ప్రవహించడంతో గ్రామ ప్రజలు మండలానికి .ఇతర గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి.దీనితో ఆ గ్రామంలో ప్రజలు స్థానికులు నిత్యావసర సరుకులు తీసుక పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం జిల్లా ఎస్పి రాంనాథ్ కేకన్ తెలుసుకొని వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు గురువారం నిత్యావసర సరుకుల ను కూరగాయలు ట్రాక్టర్ పై వాగు నుండి తీసుక వెళ్లి ,డిఎస్పి తిరుపతి రావు, సిఐ రవికుమార్ , ఎస్సై తిరుపతి జేసిబి వాహనం ద్వారా వాగును దాటి ,మొట్ల తిమ్మాపురం గ్రామ ప్రజలకు సరుకులు పంపిణీ చేశారు. దీనితో పోలీసు ల సేవలను గ్రామ ప్రజలు ,స్థానికులు కొనియాడారు.ఈ కార్య క్రమంలో పోలీసు సిబ్బంది ,అనిల్ ,సతీష్ ,రజిని, కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలను పూజించి ప్రకృతిని కాపాడుదాం

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 06బీమల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్,సయ్యద్ మబ్బు,ఫరీద్, మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు



## పర్యావరణ పరిరక్షణలు మట్టి వినాయకుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జన సముద్రం జిల్లా ప్రతినిధి: వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయకుని మాత్రమే పూజించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం మట్టి వినాయక ప్రతిమలను భువనగిరి పురపాలక సంఘం తరఫున శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వేంకటేశ్వర్లు ఆద్వర్యంలో సుమారు 3000 వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై కంకణబద్ధులు కావాలని అందరు కూడా మట్టి విగ్రహాలు స్థాపించాలని వాటిని పూజించాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందుకు గాను ప్రతి వార్డుకు 50 మట్టి వినాయక ప్రతిమల చొప్పున పంపిణి చేయబడుచున్నాయిని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తి హెూటల్ ను ప్రారంభించిన కుంభం

జనసముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణం లోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి హెూటల్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించరు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అభివృద్ధి చెందాలి అని వారి కోసం తీసునున్న నిర్ణయం చాలా సంతోషం గా ఉంది అని తెలిపారు ఈ సందర్భంగా దుర్గ హెూటల్ ను ప్రారంభించడం చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు ఈ షాప్ కు కావలసిన డబ్బులు బ్యాంకు అఫ్ ఇండియా నుండి 4.80000/-రూపాయలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు దివ్య మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం ని రుణ పడి ఉంటాను అని తెలిపారు మగవారి కి దిటు గా ఆడవాళ్లు వాణిజ్య రంగం లో రావాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. కమిషనర్ రామాంజనేయులు.కొత్త బాలరాజు. కుక్క దువు సోమయ్య.బ్యాంకు మేనజర్ మహేష్.గ్యాస్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తా

**ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదా**

**వరద నష్టంపై.. రేపు సాయంత్రానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక, అనంతరం సమగ్ర నివేదిక పంపిస్తాం**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశాలు**

**యుద్ధప్రాతిపదికన విద్యుత్ ను పునరుద్ధరించాం..**

**మూడు రోజుల్లో నిత్యావసరాల కిట్లు పంపిణీ పూర్తి చేస్తాం..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 6 జనసముద్రం న్యూస్

అమరావతి న్యూస్ :-ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదా వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారని, వరదలపై విశ్లేషణ చేశారన్నారు. వరద నష్టంపై తక్షణ సాయంగా కేంద్రానికి రేపు సాయంత్రం ప్రాథమిక నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం సమగ్ర నివేదిక పంపిస్తామని పేర్కొన్నారు. వరదల వల్ల భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. 15 లక్షల క్యూసెక్కుల నీరు డిశ్చార్జ్ చేయడానికి వీలుగా ప్రకాశం బ్యారేజీని బలోపేతం చేస్తున్నామన్నారు. వరద పరిస్థితి నుంచి సాధారణ పరిస్థితికి తీసుకువచ్చేందుకు తాము ప్రయత్నిస్తుంటే ఈ విపత్కర పరిస్థితుల్లో కొందరు అనవసర రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందాలనుకోవడం సరికాదన్నారు. వరదల వల్ల కలిగిన నష్టానికి గత ప్రభుత్వమే కారణమన్నారు. గతంలో తాను బుడమేరు కాల్వ అభివృద్ధికి సంబంధించి గండ్లు పూడ్చాలని రూ.57 కోట్ల నిధులు విడుదల చేస్తే గత ప్రభుత్వం ఆ అంశాన్ని పక్కకు పెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఆనాడు గండ్లు పూడ్చి ఉంటే ప్రస్తుతం ఇబ్బంది ఉండేది కాదన్నారు. విజయవాడలోని భవానీపురం వద్ద రోడ్డుపైకి నీరు రావడాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల లక్షలాది మంది ప్రజలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారన్నారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా పారిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యంపై దృష్టిసారించిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాల నుండి అగ్నిమాపక యంత్రాలను తీసుకువచ్చి త్వరితగతిన శుభ్రం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తామన్నారు. వీలైనంత త్వరగా పారిశుద్ధ్య ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. బ్లీచింగ్ చేస్తామన్నారు. 206 నీళ్ల ట్యాంకుల ద్వారా 513 ట్రిప్పులు త్రాగునీరు పంపిణీ చేశామన్నారు. 5000 ఇళ్లను శుభ్రం చేశామన్నారు. అవసరమైతే క్లీన్ చేసే యంత్రాలను మరో 300 -400 కొని ఇళ్లను శుభ్రం చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. నీళ్ల కుళాయిలను సైతం పునరుద్ధరించామన్నారు. మరో రెండు రోజులు ఎవరూ కుళాయిల ద్వారా వచ్చే నీటితో వంటలు గానీ, త్రాగడం చేయవద్దని సూచించారు. స్నానాలు, ఇళ్లు శుభ్రం చేసుకునేందుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పంపులు మరమ్మతులు చేశాక నీటిని వినియోగించాలని కోరారు. దోమలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. మరిన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ మెడికల్ కిట్ లు అందిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు ఏం చేయాలి ? ఏం చేయకూడదు అన్న అంశాలపై అవగాహన కల్పించేలా 5 లక్షల కరపత్రాలు రూపొందించి పంపిణీ చేశామన్నారు. వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మినహా చాలా ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన విద్యుత్ ను పునరుద్ధరించామన్నారు. 21 సెల్ ఫోన్ టవర్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. విద్యుత్ పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నాం కానీ కొన్ని చోట్ల నీరు తగ్గితేనే సరఫరా సాధ్యమవుతుందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందించామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు చాపర్లు పనిచేశాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామన్నారు. కూరగాయలన్నీ కేవలం రూ.2, రూ.5, రూ. 10కే అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, లీటర్ వంటనూనె, లీటర్ కందిపప్పు అందిస్తున్నామన్న విషయం గుర్తుచేశారు. బాధితుల అవసరాలు తీర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ఇవాళ వరద ప్రాంతాల ప్రజలతో మూడు అంశాలపై అభిప్రాయ సేకరణ చేశామన్నారు. శానిటేషన్ విషయంలో 72 శాతం, సబ్ మెర్జెన్ పై 73 శాతం, మెడికల్ క్యాంపులపై 72 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీడియాకు వివరించారు. ఎప్పటికప్పుడు సమాచారం అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

## రైతులకు ఘన.ద్రవ జీవామృతం ఉండగా రసాయన ఎరువులు దండగా

చిన్నమండెం రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,6ఈరోజు చిన్నమండలం మండలం చిన్నమండెం యూనిట్ చిన్ననర్సు పల్లె గ్రామంలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించే రైతులందరితో వారి వారి పొలాలను సందర్శించి రైతులకు వరి. వేరుశనగలో యాజమాన్య పద్ధతులు మరియు రాజీలేని సూత్రాలు గురించి వివరించి వాటి యొక్క లాభాలను వాటి యొక్క ఉపయోగాలను రైతులందరికీ తెలియజేసి సామూహికంగా. ద్రవ జీవామృతం 200 లిటర్స్ తయ్యారు చేసి ఈ యొక్క ద్రవ జీవామృతం 10కిలోల దేశి ఆవుపేడ 10 లీటర్ల దేశి ఆవు మూత్రము రెండు కిలోల బెల్లం రెండు కిలోల ధ్విధల పప్పు దినుసుల పిండి గుప్పెడు పుట్టమన్ను 200 లీటర్ల నీరు పట్టే ఒక ప్లాస్టిక్ డ్రమ్ము ముందుగా 200 లీటర్ల డ్రమ్ములో 180 లీటర్లు నీరు పోసి తర్వాత పైన చెప్పుకున్న పదార్థాలన్నీ నీటిలో కలుపుకొని సవ్య దిశలో ఒక కర్ర సహాయంతో ఒక నిమిషం పాటు ఉదయం సాయంత్రం కలుపుకొని దానిపై గోతపు సంచిని కప్పుకోవాలి ఇలా ఏడు రోజుల తర్వాత ద్రవ జీవామృతం పంటలకు వినియోగించుటకు తయారవుతుంది తయారైన 15 రోజుల వరకు ద్రవ జీవామృతం పంటలపై తెగుళ్లు మరియు రెక్కల పురుగు నివారణకు మొక్కలకు గ్రోత్ ప్రమోటరుగా కూడా అన్ని పంటలకు 1:10 అనగా ఒక లీటర్ తయారైన ద్రవ జీవామృతం మరియు 10 లీటర్ల మీరు వడపోసుకొని అందులో కుంకుడుకాయ రసం లేదా షాంపూ 5 ఎంఎల్ కలుపుకొని పంటలపై వాడుకోవచ్చు ఇదే జీవామృతమును నీటి సాయంతో మొక్క వేర్లకు మొక్క కు అందించవచ్చు ఘనజీవామృతం తయారు చేయించడం జరిగింది. రైతులందరికీ ఈ విధానంపై ఒక ఒక నిర్దిష్టమైన కొలతలు ప్రామాణికలు ఈ విధంగా తెలియజేస్తూ ఘనజీవామృతం కు కావాల్సిన పదార్థాలు %-% దేశీయ ఆవు పేడ 100 కేజీలు, దేశీ ఆవు మూత్రం 5 లీటర్లు, బెల్లం 2 కేజీలు లేదా చెరుకు రసం 4 లీటర్లు, పప్పు ధాన్యం (శనగ, మినుము, పెసర, ఉలవ) పిండి 2 కేజీలు, పొలం గట్టు మన్ను 1/2 కేజీ.తయారీ విధానం : పై పదార్థాలన్నింటినీ చేతితో బాగా కలిపి 10 రోజులు నీడలో ఆరబెట్టాలి. ఆ తర్వాత బాగా చీకిన ఆవు పేడలో కలిపి 1 ఎకరం పొలంలో వెదజల్లి దున్నాలి. దీన్ని తయారు చేసిన 7 రోజులలోపే వాడుకోవాలి. పంటకాలం మధ్యలో కూడా ఎకరానికి 100 కేజీల ఘన జీవామృతం వేసి మొక్కలకు అందించాలి.మరో ఘన రూపం: కావాల్సిన పదార్థాలు %-200 కేజీల బాగా చివికిన ఆవు పేడ, తయారుచేసుకున్న 20 లీటర్ల




జీవామృతం.ముందుగా పేడ ఎరువును పలుచగా పరచాలి. తర్వాత జీవామృతాన్ని పరచిన ఎరువుపై చల్లాలి. దీనిని బాగా కలియబెట్టి ఒక కుప్పలా చేసి దానిపై గోనె పట్ట కప్పాలి. 48 గంటలు గడచిన తర్వాత దీనిని పలుచగా చేసి ఆరబెట్టుకోవాలి. పూర్తిగా ఆరిపోయిన తర్వాత గోనె సంచులలో నిల్వచేసుకొని అవసరమైనప్పుడు వాడుకోవాలి. ఇలా తయారుచేసుకున్న ఘన జీవామృతం 6 నెలల వరకూ నిల్వ వుంటుంది. ఈ యొక్క ఘనజీవామృతం మొక్క అడుగు భాగంలో మొక్క వేర్లకు కూడా పోషక నివారణకు మరియు మొక్కల పెరుగుదలకు ఉపయోగించవచ్చు ఇందులో ఎన్ పీ కే సరైన మోతాదులో ఉండడం వల్ల పంటలు విస్తారంగా పండుతాయి అతివృష్టి అనావృష్టి కి తట్టుకొని పంట దిగుబడిని మొక్కలు ఇస్తాయి రైతులందరూ పంటలకు పెట్టుబడులు తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు అవలంబిస్తే రైతుకు మరియు పర్యావరణానికి మానవ ఆరోగ్యానికి మేలు చేస్తుందని మండల పాయింట్ పర్సన్ సుబ్రహ్మణ్యం ఆచారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు యూనిట్ ఇంచార్జ్ సాలమ్మ ఎన్ ఎఫ్ విమర్శన్ సౌందర్య. ఐసిఆర్పిలు ప్రసాద్ వినీత అనిత. శ్రీరాములు రెడ్డి .సుజాత. గంగాదేవి. తదితరులు పాల్గొన్నారు



## మహేష్ కుమార్ గౌడ్ టిపిసిసి అధ్యక్షునిగా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.

జనసముద్రం సెప్టెంబర్ 6 బ్యూరో చీఫ్ టి జి %డ%ఎ పి.

గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తూ వివిధ హెూదాలలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసిసి అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, శ్రీ రాహుల్ గాంధీ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రెండు తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. మొదటి నుండి పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇస్తున్న శ్రీ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షుని నియామకంలో కూడా అదే చొరవతో వెనుకబడిన వర్గాలకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను ఎంపిక చేయడం పట్ల శ్రీ రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి బీసీ వర్గాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్న శ్రీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి వైపు పరుగులు పెడుతూ ముందుకు వెళుతుందని పార్టీ శ్రేణులు తెలియజేశారు.




## వినాయక మండపాల వద్ద డీజే ల వినియోగానికి అనుమతి లేదు.:-ఎస్సై, సిఐ

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలని లక్షెట్టి పేట్ సిఐ అల్లం నరేందర్, జన్నారం ఎస్సై గుండేటి రాజ వర్ధన్ కోరారు. వారు విలేకరులతో మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల విషయంలో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలనిసూచించారు. వినాయక మండపాల వద్ద డీజే ల వినియోగానికి అనుమతి లేదని, సాధారణ సౌండ్ సిస్టంను వాడాలన్నారు. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని వారు స్పష్టం చేశారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం మరియు విశ్వమాత మదర్ థెరిస్సా వర్ధంతి వేడుకలు.



జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబరు 6.
శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో, స్థానిక స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, మరియు మదర్ తెరిసా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోవింద రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల ఎంపిపి ఆర్పీ స్కూల్ హెచ్ఎం కె. విజయలక్ష్మి పండితే, మరియు కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ సుబ్బారావు, హాజరైముందుగా మెట్టు గోవింద రెడ్డితో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి, మరియు మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని అధ్యేనం చేసి, ఒక టీచర్ గా ఎదిగి, ఆయన కన్న కలలు నెరవేర్చాలని, ముఖ్యంగా ఇతర దేశాలలో పుట్టి భారతదేశం వచ్చి తమ జీవితాన్ని సేవా కార్యక్రమాలకు త్యాగం చేసిన, మదర్ థెరిస్సా ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మెట్టు గోవింద రెడ్డి చేస్తున్న విద్యా దానం, మరియు అన్నదాన కార్యక్రమం, విద్యార్థి దశ నుంచే మీరు అధ్యేనం చేసి, మీరు బాగా ఎదిగి, మీరు కూడా భవిష్యత్తులో విద్యాదానం, అన్నదాన కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో నిరుపేద విద్యార్థిని విద్యార్థుల కొరకు ముఖ్యంగా పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, కంప్యూటర్ మరియు, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు కొరకు తమ సమయాన్ని త్యాగం చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చినటువంటిఉపాధ్యాయులకుపేరుపేరునాహృదయపూర్వక నమస్కారములు తెలియజేసి, అనంతరం ముఖ్య అతిథులతో కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు కే. కోటేశ్వరరావు, మందాది స్కూలు ఉపాధ్యాయ ఈశ్వర్ రావు, కే శ్రీనివాస్ రావు, ఇందిరాదేవి, లను
ఈ సందర్భంగా వారు చేసిన సేవలకు ప్రతిరూపముగా ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మెట్టు గోవింద రెడ్డి చేస్తున్నటువంటి విద్యా దానం, అన్నదానానికి ఉడత భక్తిగా మేము ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమంలో పాల్గొన్నామని, భవిష్యత్తులో కూడా మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, విద్యార్థి విద్యార్థులకు, విద్యార్థుల్ల తల్లిదండ్రులకు, భోజన ప్రసాదం అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు కే .శ్రీలత ,విజయశాంతి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రిటైర్డ్ హెచ్ఎం ముత్యాల పాపి రెడ్డి హాజరైనారు.

# పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి.




మాచర్ల జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 6.
ఇటీవల కురిసిన భారీ వర్షాల ధాటికి పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా సీపీఐ రైతు సంఘం మాజీ అధ్యక్షులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా కాలం కలిసి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం ఈ సంవత్సరమైనా పంటలు పండుతాయని ఆశించిన రైతాంగానికి అకాల వర్షం నట్టేట ముంచిందన్నారు. దీంతో వేలాది ఎకరాల పత్తిపైరు ఎర్రబడిందని, ఇక ముదురు పత్తి కైతే గూడ రాలిపోయి కాయలు కుళ్ళిపోయినట్లు గుర్తించామన్నారు. వేలకు వేలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడుల తోపాటు ఆరుగాలం శ్రమించిన కష్టం కూడా వృధా అయిందన్నారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయాధికారులచే సర్వే చేపించి, పెట్టుబడులకు నగదు తోపాటు, ఎరువులను కూడా ప్రభుత్వమే అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, సిహెచ్ లింగారెడ్డి, ఎం రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది బీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 6.
వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, మాచర శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలలో 4వ రోజు ఆయన పర్యటించారు. చిట్టినగర్ 46వ డివిజన్లో పర్యటించిన ఆయన ఆ ప్రాంత ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభావిత ప్రాంత ప్రజలకు త్రాగునీరు ఆహారం బిస్కెట్లు అందజేశారు. ప్రజలు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వం అండగా ఉంటుందని పరిసరాలను మీ గృహాలనుశుభ్రం చేసే బాధ్యత, ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. వరద ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి సహాయ సహకారాలు అందజేస్తారని వారికి భరోసా కల్పించారు.

# మాచర్ల లో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు కమిటీ ఏర్పాటు





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్6,
పల్నాడు జిల్లా, మాచర్ల.
మాచర్ల పట్టణం లో స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ లో భాగంగా వడ్డెర సమావేశం జరిగింది. సమావేశం సందర్భంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కొమెర దుర్గారావు మరియు వడ్డెర ప్రముఖులను శాలువా తో సత్కరించటం జరిగింది. ఈ సమావేశంలో విగ్రహ కమిటీ చైర్మన్ కొమర అనంతరాములు, విగ్రహ కమిటీ వైస్ చైర్మన్ ఓర్సు శంకరరావు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చల్లా పిచ్చయ్య, విగ్రహ కమిటీ కోశాధికారి బత్తుల మల్లిఖార్జునరావు, విగ్రహ కమిటీ ప్రచార కార్యదర్శి ఓర్సు క్రాంతి కుమార్, విగ్రహ కమిటీ గౌరవ సలహాదారులు కొమెర దుర్గారావు, విగ్రహ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజ కృష్ణ, విగ్రహ కమిటీ సహాయ కార్యదర్శి కొమెర శ్రీను,వడ్డెర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ ఓబిలి శ్రీధర్ రెడ్డి



రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 06.
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు, ఓబిలి శ్రీధర్ రెడ్డి గారి తండ్రి కీర్తిశేషులు ఓబిలి గంగిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ఓబులవారిపల్లె మండలం మాజీ సర్పంచ్ ఓబిలి శ్రీధర్ రెడ్డి వీరి సోదరులు ఓబిలి సిద్ధారెడ్డి ఓబిలి సునీల్ కుమార్ రెడ్డి, ఓబిలి నవీన్ కుమార్ రెడ్డి మరియు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓబిలి గంగిరెడ్డి గారి కుమార్తెలు, తురక.శ్రీదేవి, గుమ్మి ఉమాదేవి,,గాడి. రాజేశ్వరి, వీరందరూ కీర్తిశేషులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఓబిలి గంగిరెడ్డి గారి కుమారులు మరియు కుమార్తెలు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి ఒక్కరోజు మూడు పూటలకు సరఫరా నిత్యవసర సరుకులను అందించి మూడుపూటలా అద్భుత అన్నదానం జరిపించారు ఆనంద నిలయములో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఓబిలి గంగిరెడ్డి గారికి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి వీరి కుమారులకు మరియు వీరి కుమార్తెలకు ముక్కోటి దేవతలు, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు జీవితకాలమంతయు వీరికి తోడుగా ఉండాలని ముక్కోటి దేవతలను ప్రత్యేకంగా జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రార్థించారు.
ప్రత్యేకమైన గమనిక జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ మాన్యశ్రీ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి గురువుగారైన ఓబులవారిపల్లి మండల జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు కీర్తిశేషులు గంగిరెడ్డి గారి ప్రథమ వర్ధంతి మహోన్నత అద్భుత అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా పాల్గొన్నారు.
మరో ముఖ్య గమనిక : జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఎవరైనా ఏ ప్రాంతం వారైనా రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా పెళ్లిరోజులకు, పుట్టినరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి అన్నదానం జరిపించు గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం వారు కల్పిస్తున్నారు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:9703105755, 9014184279,9030068619,9440883354

# నందివాడ ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన...





జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.06.
రెండు వారాల ముందుగానే.... అర్ధాంతరంగా అమెరికా పర్యటన ముగించుకున్న ఎమ్మెల్యే రాము
స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ ముంపు గ్రామాలకు వెళుతూ.... ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే రాము
వరద నష్ట అంచనాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా....
ప్రకృతి విపత్తుతో అపార నష్టం జరగడం బాధాకరం....
ప్రజలు,రైతులెవరు ఆందోళన చెందనవసరం లేదు ప్రభుత్వం ఆదుకుంటుంది....
బుడమేరు ముంపు ప్రాంతాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పర్యటించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ ముంపు గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే రాము ప్రజలతో మాట్లాడుతూ.... నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.
నందివాడ మండలంలో వరద ప్రభావంతో అమెరికా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్న ఎమ్మెల్యే రాము గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి నేరుగా ముంపు గ్రామాలకు వెళ్లారు. మోకాళ్ళ లోతు నీళ్లలో నడుచుకుంటూ వెళుతూ మారుమూల ప్రాంతాల ప్రజలను పరామర్శించిన ఎమ్మెల్యే రాము ఆందోళన చెందవద్దని ప్రజలకు ధైర్యం చెప్పార. ఈ సందర్భంగా బొట్లపై ముంపు ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే రాము స్వయంగా ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.
అనుకోని విధంగా దురదృష్టవశాత్తు ప్రకృతి విపత్తు వచ్చి గ్రామాలు.... పంటలు మునిగిపోవడం బాధాకరమని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ శుభకార్యంలో అమెరికాలో ఉన్న తాను... రాష్ట్రంలో, గుడివాడలో పెట్టుబడుల కోసం అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నానని తెలిపారు. విజయవాడలో వరద వచ్చినప్పుడు తమ పార్టీ శ్రేణుల ద్వారా సహాయ కార్యక్రమాలు అందించామన్నారు.
నందివాడ మండలం ముంపునకు గురవుతుందని తెలిసిన వెంటనే మరో రెండు వారాల సమయం ఉన్న అర్ధాంతరంగా పర్యటన ముగించుకొని.... గుడివాడ వచ్చానని చెప్పారు. ఈ లోపుగా నిరంతరం అధికారులతో సమీక్షిస్తూ ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి.... పార్టీ శ్రేణుల ద్వారా ప్రజలకు సహాయ కార్యక్రమాలను అందించామని ఆయన తెలిపారు.
నేడు మేరక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు, పశువుల కోసం గ్రామాల్లో ఉండిపోయిన ప్రజలను పరామర్శించానని ఎమ్మెల్యే రాము తెలిపారు.... పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు గ్రామాల్లో ఉన్న వారికి ఆహార కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.
నందివాడ మండలంలో జరిగిన నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు.
పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ..... వారికి అన్ని విధాలుగా భరోసా కల్పిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.
ముంపు గ్రామాల పర్యటనలో ఆర్డీవో పద్మావతి, గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్సై శ్రీనివాసులు, నందివాడ డిప్యూటీ తాసిల్దార్ మల్లికా, ఎండిఓ నాగేశ్వరరావు,ఆర్ఐ గణేష్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు కంచకర్ల మహేష్ రాజేష్ భద్రరావు ,మురళి, కగ్గా రామారావు, నాగరాజు, కొనతం రాజు, ప్రదీప్ ,మద్దాల ఇస్సాకు , రాంబాబు, రమణ, గుడివాడ ప్రజావేదిక ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : మాచర్ల రూరల్ సీఐ




జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 6,
పల్నాడు జిల్లా, మాచర్ల.
వినాయకచవితిపండుగసందర్భంగా మాచర్ల రూరల్ సీఐ వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారికి కొన్ని సూచనలు చేశారు.
మొదటవినాయకవిగ్రహం ఏర్పాటు చేసేవారు కమిటీ లో ఫాం కావాలని, కమిటీ వారు తప్పకుండా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని అన్నారు. అనుమతి తీసుకొని ఏరోజు, ఎక్కడ నిమజ్జనం, దాని రూట్ మ్యాప్, తేదీ, సమయం తప్పని సరిగా పోలీసు వారికి తెలియపరచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రసంగాలు, పాటలు,డీజేలు, డాన్స్ లు గానీ చేయకూడదు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎటువంటి విఘాతం లేకుండా పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని, వృద్ధులు, చదువుకొనే పిల్లలు ఉంటారు కాబట్టి పూజా కార్యక్రమాలు ఉదయం 7గం.ల నుండి 10గం.ల లోపు క్లోజ్ చేసుకోవాలన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కమిటీ వారి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ అన్నారు. అవసరమైతే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని చెప్పారు. కమిటీ వారు ఎలాంటి కార్యక్రమాలు చేసుకోవాలన్న ముందస్తుగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని మాచర్ల రూరల్ సీఐ తెలిపారు.

# జిట్టాను మోసం చేసింది కేసీఆర్ -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.06,భువనగిరి
నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి లోని అమరవీరుల స్తూపం వద్ద జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ జిట్టాను నిలువెత్తున మోసం చేసింది కెసిఆర్ అని విమర్శించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అందించిన నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ సముచిత స్థానం ఇవ్వలేదన్నారు.

# విజయవాడ వరద బాధితుల సహాయార్థం భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపిఐ) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 6,
పల్నాడు జిల్లా, నర్సరావుపేట.
6.9.2024 అనగా శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నరసరావుపేట పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో భారీ వర్షాలకి దెబ్బతిన్న వరద బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి మరియు ప్రజలకి అండగా నిలవాలని కోరుతూ వరద బాధితుల సహాయార్థం విరాళాలను స్వీకరించి 8వేల రూపాయలను రాష్ట్ర కేంద్రానికి పంపించడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తెలిపారు ప్రజలందరూ వినాయక చవితి తో పాటు విజయవాడలోని ప్రజలందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పకృతి విలయతాండవం వల్ల విజయవాడ నగరం అతలాకుతలమైందని తోటి ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అందరూ ఇదోదికంగా ఆలోచించి మన నరసరావుపేట ప్రాంతం నుండి సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు ఎస్.కె చిన్న జాను సైదా, జమ్మలమూడి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు .వి.ఆర్ మరియా రమేష్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 6 :మాచర్ల మండలం చెంచుకాలనీ లో రంగం ముసలయ్య( 52) అనారోగ్యంతో మృతి చెందడం తో స్థానిక టీడీపీ నాయకులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం 5000 రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.టీడీపీ నాయకుడు నూన్సావత్ గోపినాయక్ మాట్లాడుతూ రంగం ముసలయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అన్నారు.మృతుడి కుటుంబానికి మాచర్ల ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అండగా ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగా నాయక్,దుర్గారావు ,దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు సిటీ పాస్టర్స్ అసెంబ్లీ వారి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదు ఆహార పదార్థాలు పంపిణీ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 6

ఎప్పుడూప్రజలుకష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి ఏలూరు అసెంబ్లీ పాస్టర్లు, దైవజనులు ముందుంటారని ఏలూరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వ్యాఖ్యానించారు.. శుక్రవారం 18 వ డివిజన్ పరిధిలోని గొల్లాయిగూడెం లో ఏలూరు సిటీ పాస్టర్స్ అసెంబ్లీ వారు మరియా మెమోరియల్ లోగోస్ బాప్టిస్ట్ చర్చి ఏలూరు నందు పాస్టర్లు దైవజనులు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం సుమారు 1000 మందికి బిర్యానీ ప్యాకెట్లు, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది.. ప్రత్యేకంగా వాంబే కాలనీ వాసులు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నారని, తెలిసి వారికి ఈ ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు హాజరై ఏర్పాట్లను పరిశీలించి,ఆయనచేతులమీదుగాప్రారంభించారు..





ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ సాటి మనుషులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం మన బాధ్యత అని అన్నారు.. ఏలూరు సిటీ పాస్టర్స్ అసెంబ్లీ వారు దైవజ్ఞులు సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు..
విజయవాడ వరద బాధితులను ఆదుకునేలా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఈ దైవజ్ఞులు దైవజనులను చూసి స్ఫూర్తి పొందేలా వీరి పనిచేస్తున్నారని ప్రశంసించారు.. మానవతా దృక్పథంతో వీరు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తిగా వీరిని తీసుకొని ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏలూరు సిటీ పాస్టర్స్ అసెంబ్లీ చీఫ్ కూరపాటి శాంతి సాగర్, బిషప్ జి.సుభద్రరావు, ప్రెసిడెంట్ రెవ.కె.సుదర్శన్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.ఎన్.ఎల్.పాల్, వైస్ ప్రెసిడెంట్ రెవ.వై.జాన్ గ్రేస్, సెక్రటరీ రెవ.రత్నకుమార్, జాయింట్ సెక్రటరీ ఆనంద్ కుమార్,ట్రెజరర్ చిక్కాల జోసెఫ్, పాస్టర్లు జేమ్స్, విజయ్ కుమార్, జాషువా, ప్రశాంత్, రెవ. రాజేష్ తదితరులు పాస్టర్లు దైవజనులు పాల్గొన్నారు..

# చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 6:-

బోనకల్ మండల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ చెందిన పేరబత్తిని సంజీవరావు ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మరణించడం జరిగింది. పేదరికంలో ఉన్న అతని కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓదార్పునిస్తూ కమిటీ అభ్యర్థన మేరకు మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మి కిరణ్ వారి ఆర్థిక సహకారం తో 5000 /- రూపాయలను నేడు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు, గౌరవ



సలహాదారుడు చంద్ర వెంకట్రావు, కార్యదర్శి బూసి శివాజీ, కోశాధికారి మరసకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సహాయ కార్యదర్శి ఖమ్మం పాటి యోహాన్, సభ్యులు కోటపర్తి సతీష్, సోమ శాంతయ్య, తెలగపల్లి వీరయ్య, సంగేపు సీతారాములు, దిరపురపు సత్యనారాయణ, లింగాల అంజి, ఎస్సీ సెల్ సభ్యులు ముళ్ళపాటి అబ్రహం, తోట మాల రవి, కొల్లి వెంకటేశం, గుజ్జు సురేష్, సోమ కిషోర్, కొల్లి ఆనందం, మడుపల్లి జయమ్మ లబ్ధిదారులు, ఖమ్మంపాటి యోహాను, దయాకర్ , కమలాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి స్కిం కింద దుర్గా హోటల్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అభివృద్ధి చెందాలి అని వారి కోసం తీసునున్న నిర్ణయం చాలా సంతోషం గా ఉంది అని తెలిపారు.ఈ సందర్బంగా దుర్గ హోటల్ క్యాంటిన్ ను ప్రారంభించడం చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు.ఈక్యాంటిన్ కావాల్సిన రుణము బ్యాంకు అఫ్ ఇండియా నుండి 4.80000/-రూపాయలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు దివ్య మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాను అని తెలిపారు.పురుషులకి దిటుగా స్త్రీలు వాణిజ్య రంగంలో రావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కమిషనర్ రామాంజనేయులు,కొత్త బాలరాజు,కుక్కదువు సోమయ్య,బ్యాంకు మేనజర్ మహేష్,సంఘం సభ్యులు పడిగే దివ్య సౌమ్య పద్మ,మహిళ ఆర్పీలు శ్యామల, మంజుల, సిరియాల, బిందు,గ్యాస్ చిన్న తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం:- కిష్టాపూర్ పాఠశాల

జన్నారంరిపోర్టర్ సెప్టెంబర్ 6
జనసముద్ర న్యూస్



ప్రకృతిని కాపాడేందుకు మట్టి వినాయక విగ్రహాలనుపూజిద్దామనిజన్నారంమండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్ సూచించారు.
వినాయక చవితి నేపథ్యంలో శుక్రవారం ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఆ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు పిఓపి విగ్రహాలకు దూరంగా ఉండాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు సరోజ, వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...





కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:06)

వినాయక చవితి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో మరియు వెంకట్రావు నగర్ కమ్యూనిటీ హాల్లో వినాయక మట్టి ప్రతిమలను ప్రజలకు అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినీ పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులను నీటిలో కలపడం వల్ల నీరు కలుషితం అవుతుందని దానివల్ల జలచారాలకే కాకుండా భవిష్యత్ తరాలకు ఎంతో చెడు చేసిన వాళ్ళమవుతామని.. అందువల్లనే మట్టి గణపతిని పూజించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు .. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు...

# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:06)



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ముత్తు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఓ సమావేశంలో సిఐ ముత్తు మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక పోలీసులాగా పని చేయాలని కోరారు. నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. మండప నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ వినాయక ఉత్సవాలను ఆహ్లాదకరంగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన్న సమయంలో తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. మండపాల వద్ద పూర్తి భాద్యత మండప నిర్వహకులదేనని తెలియజేశారు. అన్ని జాగ్రత్తలు పాటించి ఎవరి ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన భాద్యత కూడ వారిదేనని తెలిపారు. ఇక తమవంతుగా ప్రతి మండపం వద్ద పర్యవేక్షణ ఉంటుందని, సీసీ కెమారాల ద్వారా పరిరక్షణ కూడా ఉంటుందన్నారు.

# వినాయక చవితి సందర్భంగా కేపిహెచ్పి డివిజన్ 3వ ఫేస్ వార్డ్ ఆఫీసు నందు





కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:06)

జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టివినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు గారు పాల్గొని ప్రజలందరికీ మట్టి ప్రతిమలు అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి గణేష్ ని పూజించాలని దీని ద్వారా భవిష్యత్ తరాలకు మనం ఎంతో మేలు చేసిన వారం అవుతామని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు,ఆకుకూరలు తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చు:సూపర్ వైజర్ శివలక్ష్మి.

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 6 పుల్లల చెరువు.

చిరుధాన్యాలు,పప్పు ధాన్యాలు,ఆకుకూరలు తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారంచవచ్చని అంగన్వాడీ సూపర్ వైజర్ శివలక్ష్మి అన్నారు.మండలంలోని గారపెంట అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల ను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ శివలక్ష్మి మాట్లాడుతూ,అంగన్వాడీ లో అందించే పాలు,గుడ్లు,బాల సంజీవని కిట్ లో అందించే ఖార్జురం,బెల్లం,చిక్కీలు,గోధుమపిండి, రాగి పిండిని ప్రతి రోజు తీసుకుంటూ,వీటితో పాటు చిరుధాన్యాలు,పప్పు ధాన్యాలు,ఆకుకూరలు తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించి సంపూర్ణ ఆరోగ్యం తో ఉంటారని అన్నారు.పిల్లలకు బరువులు తీసి తక్కువ బరువులున్న పిల్లలకు ఏవిధమైన ఆహారం తీసుకోవాలి అనే



విషయాన్ని తల్లులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం మల్లేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రబాలెం వద్ద కూలీల ఆటో బోల్తా

## ఒకరి మృతి... పలువురికి గాయాలు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 6,
పల్నాడుజిల్లా,మాచర్ల నియోజకవర్గం,
వెల్దుర్తి మండలం.

ఆటో బోల్తా పడి ఒకరు చనిపోగా.. పలువురు గాయపడిన సంఘటన మండలంలోని పట్లవీడు పంచాయతీ లోని యర్రబాలెం గ్రామ మెయిన్ రోడ్ లో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. వివరాల్లోకి వెళ్తే... దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన కూలీలతో వెళ్తున్న ఆటో యర్రబాలెం మెయిన్ రోడ్ లోని బస్టాండ్ సెంటర్ వద్దకు రాగానే అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికులు గమనించి బోల్తా పడ్డ ఆటోను యధాస్థితికి లేపారు. అప్పటికే ఆటో లో వున్న కూలీలు భయంతో ఆర్తనాదాలు చేశారు. ఆ సమయంలో ఆటో లో మొత్తం సుమారు 15మంది ఉన్నారు. వారిలో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే మాచర్ల లోని ఆసుపత్రి కి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆటో లో వున్న మిగతా కూలీలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# జిట్టాకు మాజీ మంత్రి హరీష్ రావు నివాళి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందినతెలంగాణఉద్యమనాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో మృతి చెందిన విషయం తెలిసిందే.వారి స్వగృహంలో బాలకృష్ణారెడ్డి పార్థివ దేహానికి మాజీ మంత్రి హరీష్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారి వెంట పల్లా రాజేశ్వర్ రెడ్డి,చెరుకు సుధాకర్,భూపాల్ రెడ్డి,మేడే రాజు,సాగర్ తదితరులు ఉన్నారు.



# శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ మధిర మల్లేశం







యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిసందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం అనంతరం కళాశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈసందర్భంగాకళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుంట సాయిరాం శ్రీనివాస్ రవికుమార్ కిరణ్ కుమార్ పాషా మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టర్ అఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి హాని జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఇండ్లలో గణపతిని పూజించేవారంతా మన పురాతన,శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని,
రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.
ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం,ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు
కావున రాబోయే వినాయక చవితి సందర్భంగా మేము చేసే సూచన ఏమిటంటే గ్రామాలలో మీరు ప్రతిష్టించే




విగ్రహాలు మట్టి విగ్రహాలుగా ఎంచుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.కావున ప్రతి ఒక్కరు రాబోయే రోజుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాము చేపడుతున్న కార్యక్రమాలు సహృదయంతో స్వీకరించి ఆచరించినప్పుడే అన్నివిధాలా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో వీరిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణ





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 06:
నేరేడుమెట్ పోలీస్ స్టేషన్ నందు మహిళా ఆఫీసర్లు కు మట్టి వినాయకుని విగ్రహాలను ఇవ్వడం జరిగింది. అందరూ కూడా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుచున్నాము,
నేరేడుమెట్ సీ ఐ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషిత మవుతుందని, దీని నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా ఈ యొక్క బంక మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఇవ్వడం జరిగింది.

## మట్టి గణపతుల పంపిణీ
## ప్రభుత్వ కాలుష్యం నియంత్రణ మండలి ఆధ్వర్యంలో





భువనగిరి సెప్టెంబర్ 6 జనసముద్రం జిల్లా ప్రతినిధి:
కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో భువనగిరిలో మట్టి గణపతుల పంపిణీ చేశారు . అంబేద్కర్ చౌరస్తాలో 2 వేలకు పైగా విగ్రహాలను నల్లగొండ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అందజేసింది.పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మన అందరిపై ఉందని ప్రచారం చేశారు .ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ డాక్టర్ బి .సంగీత, అసిస్టెంట్ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ ల ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎన్లిస్ట్ దొంత తేజస్విని , ఫీల్డ్ అసిస్టెంట్లు కే రాజేందర్, ఏం భరత్ లు అందజేశారు.
వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి గణపతి విగ్రహాలపై అవగాహన ఆవశ్యకత ను బ్యానర్ కరపత్రాలు ద్వారా వివరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాల మన అందరిపై బాధ్యత ఉందన్నారు .ఎనిమిది అంగుళాల మట్టి గణపతిల ను పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించినట్లు తెలిపారు
మట్టి గణపతి మహాగణపతి మట్టి గణపతిని పూజిద్దాం అనే నినాదంతో రంగు విగ్రహాలను మానేద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ బ్యానర్లు కరపత్రాలను పెట్టి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



జనసముద్రం సెప్టెంబర్ 06: డిండి:
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.
ఈ సందర్భంగా మండల వనరుల కేంద్రంలో మండల్ నోడల్ అధికారి గోప్యా నాయక్,మండల విద్యాధికారి సామ్య నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు శుక్రవారం ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈకార్యక్రమంలోపాపిరెడ్డి,పల్లావెంకటయ్య,కృష్ణమూర్తి, పవన్‌చారి, సైదులు,హారిలాల్,వీరబాబు, రామారావు, లక్ష్మయ్య,రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేపట్టిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే ఆకస్మిక తనిఖీ చేశారు.
ఆసుపత్రిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శిస్తూ ఆస్పత్రిలో అవసరమయ్యే సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.
ప్రజలకు,రోగులకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాన్నారు.ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు,ప్రస్తుతం డయాలసిస్ కేంద్రంలో ఉన్న బెడ్ల కంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటు కు కృషిచేస్తామన్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే మెడిసిన్ ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని,ల్యాబ్,ఎక్స్ రే,మెడిసిన్,కావాల్సిన స్టాఫ్ కి సంబంధించిన వివరాలను అందించాలన్నారు.

## వీధి స్థంబాలు,వీధి దీపాలు ఏర్పాటు చేయించిన గోలి నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ వెనకాల కాలనీలో వీధి స్తంభాల కొరత కొంత కాలంగా వెంటాడుతుంది.కాలనీ వాసుల భాధలు చూడలేక శాశ్వత నివారణ ఏర్పాటు చేసి,కాలనీ వాసుల భాధను తీర్చిన తాజా మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి.సొంత నిధులు ఖర్చు చేసి కాలనీ లో వీధి స్థంబాలను,వీధి దీపలను ఏర్పాటు చేయించి,తన వుదారతను చాటుకున్న గొప్ప మనసున్న వ్యక్తి గోలి నరేందర్ రెడ్డి.ఆయన చేస్తున్న మంచి పనులకు బీబీనగర్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సినిమా పాటలు వద్దు భక్తి పాటలే ముద్దు




జనసముద్రం దినపత్రిక ప్రతినిధి ,
దాసరి శ్రీనివాస్, సెప్టెంబర్ 6:
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఫీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్, మండల సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, గణేష్ నవరాత్రి ఉత్సవ సమితి సభ్యులు హాజరై వారి వారి అభిప్రాయాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సభను ఉద్దేశించి ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపంలోఇసుక,నీళ్లఅందుబాటులోఉంచుకోవాలని ఎందుకంటే 9 రోజులపాటు దీపం వెలుగుతూ ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని మండపం వద్ద పేకాట ఆడకూడదని, సినిమా పాటలు బుల్లెట్ బండి సాంగ్స్ లాంటివి పెట్టకూడదని
భక్తి పాటలు పరిమిత సౌండ్ లో వినాలని లేకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని ఒక ఉదాహరణ కూడా వివరించారు. నిమజ్జనం మొదలుపెట్టిన వారు చివరి వరకు ఉండాలని ఏదైనా సమస్య వస్తే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ తొమ్మిది రోజులపాటు నవరాత్రులలో మరల ఒకసారి పూర్తిస్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఎందుకంటే నిమజ్జన సమయంలో ముస్లింల పండుగైన మిలాద్ ఉన్ నబీ కూడా వచ్చే అవకాశం ఉన్నందుననిమజ్జన తేదీలను ఖరారు చేస్తామన్నారు. పరమత సహనం గొప్పదని అందరూ మాటల్లో కాకుండా చేతల్లో ఆచరించాలన్నారు. అనవసర విషయాలను ఎవరు ఫార్వర్డ్ చేయవద్దు అన్నారు.
ఈ మధ్యనే ఒక వాట్సాప్ గ్రూప్ మన తాండూరు మన ప్రణాళిక అని ఉందని ఆ గ్రూపులో తాండూర్ వాళ్లే కాకుండా ఇతర జిల్లాల వాళ్ళు ఉన్నారని తెలియని వారిని వివాదాస్పదులను గ్రూప్ లో ఉంచకూడదని ఆ గ్రూపులో ఒకతను జై నూరుకు సంబంధించిన విషయం పోస్ట్ చేయగానే నేను ఎస్ఐ ని మాట్లాడుతున్నాను మీరు ఎవరని అడగగానే అతని సొంతూరు సిర్పూర్ అని ఉండేది రామగుండం అని అన్నాడు. ఎక్కడిదో న్యూస్ నువ్వెందుకు ఫార్వర్డ్ చేశావని అడగగానే తెలియక ఫార్వర్డ్ చేశానని అన్నాడు. ఇలాంటి వాళ్ల వల్ల అడ్మిన్ ల మీద కేసులు అవుతాయని పోలీసుల సూచనలను పాటించాలని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డిగారికి నివాళులు అర్పించిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.
## ఉద్యమ నేత అంతిమయాత్రలో పాల్గొన్న తెలంగాణ కోసం జిట్టా బాలకృష్ణ రెడ్డి చేసిన సేవ,త్యాగం మరువలేనివి..

**- తెలంగాణ రాష్ట్రం కోసం సొంత ఆస్తులను కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన జిట్టా..**





జనసముద్రం జిల్లా ప్రతినిధి,:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నాయకుడు తెలంగాణ ఉద్యమాన్ని భుజాల ఎత్తుకున్న నలుగురైదుగురు నాయకులలో కీలకమైన వ్యక్తిగా ఉన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి గారి మృతి ప్రజలకు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.
తీవ్ర అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మృతి చెందిన జిట్టా బాలకృష్ణ రెడ్డి భౌతిక దేహానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎంపీ ఛానల్ కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు.
జిట్టా బాలకృష్ణారెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరఫున నివాళులు తెలియజేశారు.
వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
జిట్ట అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి
ఈ సందర్భగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని వెచ్చించి ఉద్యమాన్ని ముందుకు నడిపించాడు.
తెలంగాణ ఉద్యమానికి ముందు
తెలంగాణ ఉద్యమం తర్వాత తెలంగాణ పేరుతో ఉన్న నాయకులందరూ ఆస్తులు, అంతస్తులు పెంచుకుంటూపోతే తెలంగాణ కోసం ఆస్తులు కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన ఏకైక వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని అన్నారు.
ఉద్యమం ఉదృతంగా నడుస్తున్న సమయంలోనే యువజన జేఏసీ చైర్మన్ గా యువతి, యువకులను పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో అతి కీలకమైన పాత్ర పోషించడం జరిగింది. సామాజిక తెలంగాణ ఉద్యమానికి మద్దతును ఇవ్వడం జరిగింది.
తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టుకున్న నలుగు, అయిదుగురు ప్రముఖుల్లో బాలకృష్ణారెడ్డి కీలకమైన వ్యక్తిగా ఉన్నాడని అన్నారు.తెలంగాణ కోసం ప్రజల కోసం ఇంతటి సేవ చేసిన వ్యక్తికి ఎన్నో త్యాగాలు చేసి ఉద్యమాన్ని నిలబెట్టిన వ్యక్తికి అనుకున్నంత స్థాయిలో గుర్తింపు రాకపోవడం బాధాకరం.
అయినప్పటికీ నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాననే జిట్టా బాలకృష్ణరెడ్డి చివరి వరకు నిలబడ్డారని అన్నారు.జిట్టా బాలకృష్ణ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.వారి ఆకస్మిక మరణం ప్రజలకు తీరని లోటును మిగులుస్తుందని అన్నారు.


## హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని గ్రీన్ కోర్టు అపార్మెంట్ వద్ద తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులతో, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు .





కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:06)
ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రీన్ కోర్టు అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించడం జరిగినది అని , గ్రీన్ కోర్టు అపార్ట్మెంట్ వద్ద నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని, మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలని, అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హెూల్ వద్ద పూడిక తీత తీయాలని, మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యత గా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని జలమండలి అధికారులకు తెలియచేయడం జరిగినది అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు అపార్ట్మెంట్ వాసులు చంద్రం, గంగాధర్, వేణు వర్ధన్ రెడ్డి, తిరుమలేష్, ఫణి ప్రసాద్, దయాకర్, సూర్య నారాయణ, సంతోష్, నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిహెచ్ఎంఓ



జనసముద్రం సెప్టెంబర్ 06: డిండి:
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్ పుట్ల శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ,వర్షాకాలం సీజన్లో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి జ్వరాలు ఇతర జబ్బుల పై ప్రజలను అప్రమంతంగా ఉంచి తగిన ముందు జాగ్రత్తలు తీసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో కేసు రవి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలి,ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, సిహెచ్ఓ శ్రీనివాసచారి,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిండి ఐటిఐలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు అవకాశం

జనసముద్రం సెప్టెంబర్ 06: డిండి:
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలోని వివిధ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీకి అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు 10 వ మరియు 8వ తరగతి ఉత్తీర్ణులై 01-08-2023 నాటికి 14 సంవత్సరాల పైబడిన వారు 20-09-2024 వరకు ఉదయం 11 గంటల లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు మరియు ఇంతకు ముందు వివిధ పేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 11-09-2024 నుండి 20-09-2024 రోజు ఉదయం 11 గంటల వరకు డిండి ఐటిఐలో నిర్వహించు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.అడ్మిషన్ ప్రక్రియ మొత్తం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము మెరిట్ ప్రకారం నిర్వహించబడునని డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు.

# స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆధ్యాత్మిక సమాచారం

## స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు

జనసముద్రం జిల్లా ప్రతినిధి:
ఈరోజు సెప్టెంబర్ 6 శుక్రవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం వర్ష ఋతువు భాద్రపద మాసం శుక్ల పక్షము పురస్కరించుకొని.
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైనటువంటి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలం 5 గంటలకు అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు.
సుప్రభాత సేవ అనంతరం మూడు కోట్ల దేవతలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గొప్రుష్ట దర్శనం చేయించారు.
ఈరోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన పురస్కరించుకొని ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు.
ఉదయం 7 గంటలకు స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన నిర్వహించారు.
ఈరోజు ఉదయం స్వర్ణగిరి దేవస్థానంలో అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు.
స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువుతీర్చిశ్రీస్వామివారినిత్యకళ్యాణమహొత్సవాన్ని అర్చకస్వాములు అంగ రంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి



కళ్యాణ మహొత్సవాన్నితిలకించి ఆనంద పరవశు లైనారు.
ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న నిత్యాన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికిపైగాభక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.
ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారిని మాడ విధుల లో ఊరేగిస్తూ వేదమంత్రోచ్చారణల తో, భక్తుల గోవింద నామస్మరణలతో స్వర్ణ గిరీష్యునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.
తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు సహస్ర దీపాల మధ్య ఉన్న ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు వేద పండితులు వేదమంత్రాలతో స్వామి శ్రీ స్వామి వారిని ఘనంగా అర్చించారు.
స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ పద్మావతి అమ్మవారికి శుక్రవారం సందర్భంగా



విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.
ఈరోజు రాత్రి 9 గంటల పదిహేను నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఏకాంత సేవ చేశారు.
స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో శ్రీ వినాయక చవితిని పురస్కరించుకొని శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు
తేదీ 7 -9 -2024 శనివారం నుండి తేదీ 15-9- 2024ఆదివారం వరకు 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహణ జరుగును .ఈ నవరాత్రుల ఉత్సవాలలో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి ఉదయం 8 గంటలకు అభిషేకము ,అర్చన మరియు సాయంత్రం ఏడు గంటలకు శ్రీ మహాగణపతి హోమం జరుగుతుంది. కావున ఆసక్తి గల భక్తులు శ్రీ స్వామివారి అభిషేకము అర్చన మరియు, హోమాధి కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని మనవి చేస్తున్నాం.

# నియోజకవర్గ వర్గ మండలం గ్రామా ల వీధి కుక్కలు ఉండకుండా చేయాలి

### - కుక్కలను డాగ్స్ క్యాచర్స్ తో పట్టి వేసి ప్రమాదం నుండి ప్రజలను కాపాడాలి

ఖానాపూర్ , నియోజక వర్గం (జనసముద్రం)
నియోజకవర్గం జిల్లాలో ని మండలాలు, గ్రామాలలో వీధి కుక్కలు ఉండకుండా చేయాలి. డాగ్స్ క్యాచర్ తో కుక్కలను పట్టి వేసి మండల గ్రామాల వీధులలో కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలి. గత నాలుగు నెలల కాలంలో జిల్లాలోని మండలం గ్రామాల్లో 500 పైగా పిల్లలు యువకులు మహిళలు వృద్ధులను రాత్రి పగలు అని తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు గ్రామ ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. డ్రగ్స్ క్యాచర్ తో సునకాలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పట్టి వేయాలి. జిల్లాలో ప్రతి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కల కాటు వల్ల ప్రమాదానికి గురైన బాధితుల పేర్లు ఆ ప్రభుత్వాసుపత్రిలో నమోదయ్యాయి. జిల్లాలోని జన్నారం మండలంలో గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో కుక్కల సంచారం విపరీతంగా పెరిగి పట్టణాలకు తలనొప్పిగా మారడంతో వాటిపై గ్రామపంచాయతీ, మండల ప్రజలు పరిషత్ అభివృద్ధి అధికారి ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతలేదు. జన్నారం బస్టాండ్, తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహం, సేవాలాల్, తాసిల్దార్, ఎంపీడీవో




కార్యాల యం వెళ్లే దారిలో, ప్రెస్ క్లబ్ సమీపంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరుగుతూన్నాయి. స్పందించి అధికారులు జన్నారం పట్టణంలో సంచరిస్తున్న 200 కుక్కలను డాగ్స్ క్యాచర్ ను రప్పించి పట్టుకు వెళ్లే దాకా చూడాలి. ఆలాన్టి కుక్కలను తరలించేందుకు, మండల, గ్రామ అధికారులు పట్టించుకోని జన్నారం మండల ఎంపీడీవో, గ్రామా పంచాయతీ కార్యదర్శులు, ఈవో, లు డాగ్స్ క్యాచర్ తో వీధి కుక్కలను తరలించి, ప్రజలు కుక్కల బారిన పడకుండా చేయాలి.

# ఏలూరు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 6
ఏలూరు: సెప్టెంబర్ 06 : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో తలపెట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి విఘ్నాలు లేకుండా జిల్లా ప్రజల జీవితాల్లో సుఖ:సంతోషాలు వెల్లివిరియాలన్నారు.
త్రాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణలో ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపిన జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగులకు మరియు కార్మికులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాల్లో ప్రధమస్థానంలో నిలుపుదామని పూట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

# నిండు కుండలా పట్లవీడు చెరువు హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ రైతులు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 5, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.
గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామ చెరువు నిండా వరద నీరు చేరటం తో చూడటానికి నిండు కుండ ను తలపిస్తుంది. ఈ చెరువు కింద కొన్ని వందల ఎకరాల పంటలు పండుతాయి. చెరువు నిండి అలుగు పొంగి ప్రవహిస్తూ ఉండటంతో ఆ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు మీద ఆధారపడి ప్రతి యేటా రైతులు వాణిజ్య పంటలైన పత్తి, మిరప పంటలను సాగు చేస్తారు. ఈ చెరువు నిండటంతో చుట్టుపక్కల గ్రామాలైన యర్రబాలెం, శివలింగాపురం, ముటుకూరు గ్రామాల లోని బోర్లు ద్వారా నీరు వస్తుందని కొంత మంది రైతులు తమ ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి ప్రతిమలు ఉచిత పంపిణీ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 6, పల్నాడు జిల్లా,మాచర్ల.
వినాయక పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో వాసవి ట్రైడర్స్ బచ్చు శ్రీనివాసరావు సహకారంతో 1000 మట్టి వినాయకుని ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిదివీధి వెంకట నాగేశ్వరావు, బచ్చు రాజ్ కుమార్, చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గురువులు అందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్5,
పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి.
మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువులు అందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టి కి సూర్యుడు ఎలా వెలుగు ని ఇస్తాడో, ప్రతి విద్యార్థి జీవితంలో గురువు కూడా విద్య ను బోధించుట ద్వారా అంతే వెలుగు ను ఇస్తాడని అన్నారు. తల్లి, తండ్రి తర్వాత మూడో స్థానం గురువుదే అని తెలిపారు.

# పారిశుధ్య కార్మికులతో 'మొబైల్ టీం' ఏర్పాటు. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

**- జిల్లా వ్యాప్తంగా మొబైల్ టీం విస్తృత సేవలకు సిద్ధం.**
**- వినూత్న ఆలోచనతో జిల్లాలో సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ**




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 6
ఏలూరు : పారిశుధ్య నిర్వహణలో ఏలూరు జిల్లా కొత్తతరహా కార్యక్రమానికి నాందిపలికింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పారిశుధ్య కార్మికులతో మొబైల్ టీం ఏర్పాటు చేసి జిల్లాలో అవసరమైన చోట కార్మికుల సేవలను వినియోగించుకునే విధంగా ప్రణాళికలు తయారు చేసి పారిశుధ్య నిర్వహణ జిల్లా వ్యాప్తంగా జరుపనున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రయోగత్మకంగా జిల్లాలో అమలు చేయనున్న మొబైల్ పారిశుధ్య కార్మికుల టీంలో 13 మంది సభ్యులు ఉంటారని వారిలో ఒక శానిటేరి సూపరవైజరుతో పాటుగా 02 ఎలక్ట్రీషియన్లు, 02 ప్లంబర్లు, 02 ట్యాంక్ ఆపరేటర్లు, 06 శానిటేషన్ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్ ఉంటారు. జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించనున్న పారిశుధ్య కార్మికుల మొబైల్ టీం సభ్యులు అత్యవసర సమయంలో జిల్లాలో ఉన్న 5 వందల 47 గ్రామాలలో సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటారు. మొబైల్ టీంలో ట్రాక్టర్, దోమల నివారణకు ఫాగ్గింగ్ యంత్రం, మురుగునీటిలో దోమల గ్రుడ్లు వృద్ధి చెందకుండా ఉపయోగించే మాలతీయన్ పిచికారీ యంత్రము, 100 కేజీ బ్లీచింగ్, లైమ్, లోతెట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న నీరు తొలగించడానికి పారలు, విషపురుగులు, పాములు రాకుండా పొదలు, పిచ్చిమొక్కలు తొలగించడని గొడ్డలి, కత్తులు తదితర సామాగ్రి కూడా టీం సభ్యుల దగ్గిర అందుబాటులో ఉంటుంది. జిల్లాలో 547 గ్రామ పంచాయతీలలో ఆర్థిక వనరులు తక్కువగా ఉండడం, కార్మికులు అందుబాటులో లేని గ్రామాలలో ఈ మొబైల్ టీం సేవలు ఉపయోగ పడేవిధంగా సిద్ధం చేసారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో అనేక గ్రామాలు నీట మునిగాయని ఆ గ్రామాలలో పారిశుధ్య కార్మికుల మొబైల్ టీం సేవలు వినియోగంలోకి తెనున్నామని, పారిశుధ్య నిర్వహణలో ఇదొక నూతన విధానమని విజయవంతంగా మొబైల్ టీం సేవలు అందిస్తే కలెక్టర్ అనుమతితో మరికొన్ని మొబైల్ టీంలు సిద్ధం చేసి ప్రజలకు సేవలు అందిస్తామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
భువనగిరి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పాటించాలని గత 20 సంవత్సరాలుగా వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఉచిత పట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నాము ఈ సంవత్సరం కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎగ్జిక్యూటివ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ డైనమిక్ ఏ సి జి యఫ్ తిరుగుల రామకృష్ణ విచ్చేసినారు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ వాసవి క్లబ్ తన వంతు భాగంగా సేవలను అమోఘంగా నిర్వహిస్తున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఆకుల రమేష్ ప్రధాన కార్యదర్శి బీజాల మహేష్ కోశాధికారి కటికం కృష్ణ పోగ్రామ్ కమిటీ చైర్మన్ వాస నర్సింగ్ రావు రివిజన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, నెంబర్ చైర్మన్ బల్లి సోమశేఖర్ రీజన్ సెక్రెటరీ పాలకుర్తి వేణు, జోనల్ చైర్మన్ చీకోటి మల్ల రాములు, సీనియర్ కమిటీ సభ్యులు మంచిగంటి వెంకటేశం క్లబ్ మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష్ మంచి కంటి రవి, పసుపునూరి నాగభూషణ్ చందా మహేందర్ గుప్తా, నూనె వెంకటేశ్వర్లు మారుత వెంకటేశం, కార్యవర్గ సభ్యులు జంగాల హనుమంతరావు, శ్రీధర్ కొనిజాల నవీన్ మా ర్త శివ, వాట్సాప్ క్లబ్ మాజీ అధ్యక్షులు, తాటిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అతలాకుతలమైన బాధితులకు అండగా నేనున్నానని భరోసా





**- డోర్నకల్ ఎమ్మెల్యే తో పాటు కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్ చేతులచే అందజేత...**
**- స్వయంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ చెప్పిన మాటలు...**

కురవి (జనసముద్రం డోర్నకల్ డివిజన్
ప్రతినిధి )సెప్టెంబర్ 6:
ఇటీవల కురిసిన వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని మోదుగుల గూడెం గ్రామ నివాసి చెన్నూరు వెంకన్న ను పరామర్శించి అతనికి నిత్యవసర సరుకులను డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మరియు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ లు అందజేశారు. ఏ అవసరం వచ్చిన నేను ఉన్నానని మర్చిపోవద్దని ఎల్లవేళలా కార్యకర్తలను ఆదుకుంటానంటూ ఎమ్మెల్యే భరోసా ఇచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కురివి వీరభద్ర సమేత భద్రకాళి స్వామి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, కురవి మండల ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్ రావు, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, లక్ష్మణ్ నాయక్, మిరియాల లక్ష్మయ్య, అనబత్తుల వీరేందర్, చింతమల ప్రవీణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు కాలే నరసింహారావు కి ఘన సన్మానం




జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
దొనకొండమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కాలే నరసింహారావు అవార్డు తీసుకున్న సందర్భంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సభకి ముఖ్య అతిథిగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి వి వసంతరావు నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందని తెలిపి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా చేరినప్పటి నుండి పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫిజికల్ స్ట్రక్చర్ గ్రౌండ్, మార్కింగ్ రోడ్లు గార్డింగ్, ప్రేయర్ ప్లాట్ఫారం, మరియు యోగ ఫోర్ డయాస్ మొదలైన పాఠశాల యొక్క మౌలిక సదుపాయాలు చేయుటలో ఎంతో సహకరించారని ఆయన అభినందించారు. విద్యార్థులలో రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనేటట్టు చేసి పాఠశాలను క్రీడారంగంలో జిల్లా స్థాయిలో ఎక్సలెన్స్ స్కూల్ అవార్డు గెలుపొందేలాగును కృషి చేసి ఉన్నారని తెలిపారు. ఇదే సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకోవడం సంతోషకరమని అన్నారు. తదుపరి అవార్డు గ్రహీత నరసింహారావుని మరియు ఆయన సహ ధర్మచారిని త్రివేణిని దృశ్యాలవాలతో ఘనముగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొని అభినందించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram